విలేకరులు కావలెను

మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే ఉదయం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



# మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక

సంపుటి : 12 సంచిక : 124 వెల: 3/-

బుధవారం 11 మార్చి 2026 | SIMULTANEOUSLY PUBLISHED FROM KURNOOL AP & TS, BENGALURU, MUMBAI, CHENNAI, KERALA, PATNA, KOLKATA & DELHI | www.metroudayam.com | పేజీలు 12


## ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ రాజీనామా

**రాహుల్ భాటియాకు బాధ్యతలు అప్పగింత**

న్యూఢిల్లీ,మార్చి10 దేశీయ దిగ్గజ విమానయాన సంస్థ 'ఇండిగో' సీఈఓ పీటర్ ఎల్బర్స్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. మూడు నెలల క్రితం ఇండిగో విమాన సర్వీసుల అంతరాయం అంశం దేశాన్ని ఎలా కుదిపేసిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే, ఈ ఘటన జరిగిన మూడు నెలల తర్వాత సీఈఓ పీటర్ ఎల్బర్స్ తన పదవికి రాజీమానా చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. కొత్త సీఈఓను నియమించే వరకు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ భాటియా తాత్కాలిక సీఈఓగా బాధ్యతలు నిర్వర్తిస్తారని సంస్థ తెలిపింది.

## దేశీయంగా 10-శాతం ఎల్పిజి ఉత్పత్తి పెంపు

- గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం
- పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు
- కృత్రిమ కొరత సృష్టిస్తే అత్యవసర చట్టం ప్రయోగం
- కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ అత్యవసర భేటీ
- పెట్రో, గ్యాస్ నిల్వలు, సరఫరాలపై సమీక్ష




న్యూఢిల్లీ,మార్చి10(మెట్రో ఉదయం): దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం శాఖ రంగంలోకి దిగింది. గ్యాస్ ఉత్పత్తిని తక్షణమే పెంచాలని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఇంధన కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కనీసం 10శాతం గ్యాస్ ఉ త్పత్తిని పెంచాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా

➤ మిగతా 2వ పేజిలో..

## ఇంధన ధరలు దిగి వస్తాయి

- త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగుస్తుంది
- ట్రంప్ సంచలన ప్రకటన



వాషింగ్టన్,మార్చి10 (మెట్రో ఉదయం): ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతుందని,వెనక్కి తగ్గేది లేదన్న ట్రంప్ కొంత మెత్త బడ్డారు. వెనక్కి తగ్గుతున్నట్లుగా కనిపిస్తున్నారు. ఇరాన్ కూడా గట్టి హెచ్చరికలు చేయడంతోనో

ఏమో యుద్దానికి త్వరలోనే ముగింపు దొరుకుతుందని అన్నారు. ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగుస్తుందని, చమురు ధరలు కిందకు దిగి వస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను

➤ మిగతా 2వ పేజిలో..

## హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్

- శివప్రతాప్ శుక్లాను స్వాగతించిన సిఎం



హైదరాబాద్,మార్చి 10 (మెట్రో ఉదయం): తెలంగా ణకు కొత్తగా నియమితులైన నూతన గవర్నర్ శివ ప్రతాప్ శు క్లా మంగళవారం ఉద యం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకు న్నారు. ఎయిర్ పోర్టు కు చేరుకున్న సిఎం రేవంత్ తదితరు లు గవర్నర్‌కు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికి వారిలో ఉన్నారు. అనంతరం గవర్నర్ నేరుగా లోక్‌భవన్ చేరుకున్నారు.



## రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

- ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్,మార్చి10 (మెట్రో ఉదయం): రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు గుప్పించారు. మంగళవారం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని

➤ మిగతా 2వ పేజిలో..

# దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

- ఏకంగా రూ. 8.8 లక్షల కోట్లతో ఆరు భారీ ప్రాజెక్టులు
- జల్ జీవన్ మిషన్ పొడింపునకు మరో రూ.8.7 లక్షల కోట్ల
- అంతర్జాతీయ విమానాశ్రయంగా మధురై ఎయిర్‌పోర్టు
- రూ.2,905 కోట్లతో సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ ఫోర్‌లేన్ రోడ్డు
- రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి
- రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ మధ్య 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు
- కేంద్ర కేబినెట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ,మార్చి10(మెట్రో ఉదయం): ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఏకంగా రూ. 8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇక జల్ జీవన్ మిషన్ పొడింపు కోసం మరో రూ.8.7 లక్షల కోట్లను కేటాయించింది. మధురై ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం -ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను

➤ మిగతా 2వ పేజిలో..



## పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలి
- ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు వెళ్లే దారుల్లో సూచిక బోర్డులు
- పర్యాటక శాఖ బస్సులను నిరుపయోగంగా ఉంచరాదు
- స్పెషల్ ప్యాకేజీలు, ప్రత్యామ్నాయ రూట్ల ద్వారా ఆదాయాన్ని పెంచాలి
- రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి
- పర్యాటక శాఖ సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్,మార్చి10 తెలంగాణ పర్యాటక రంగాన్ని దేశంలోనే మేటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళవారం

➤ మిగతా 2వ పేజిలో..

## మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

- హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు
- వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం భట్టి సమీక్ష




హైదరాబాద్,మార్చి10 (మెట్రో ఉదయం):రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్‌ను పురస్కరించుకుని మంగళవారం వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు. 'తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే జరగాలని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పర్యాటక

➤ మిగతా 2వ పేజిలో..

## లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

- జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు
- చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపి జావెద్
- విపక్ష నేతను అవమానిస్తూ మాట్లాడేందుకు నిరాకరించారని ఆరోపణ
- కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు
- నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక ఎదురుదాడి

న్యూఢిల్లీ,మార్చి10 (మెట్రో ఉదయం): లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు. స్పీకర్ ఓం బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఆయన అధికార పార్టీ భాష మాట్లాడుతున్నారని తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఆరోపించారు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై

➤ మిగతా 2వ పేజిలో..

మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక


# దేశీయంగా 10-శాతం ఎల్పిజి ఉత్పత్తి పెంపు

➢ మొదటి పేజి తరువాయి

అంతర్జాతీయ పరిణామాల వల్ల సరఫరాలో ఏర్పడిన ఆటంకాలను అధిగమించి, దేశీయ అవసరాలకు తగినంత స్టాక్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం సూచించింది. సామాన్య ప్రజలకు వంట గ్యాస్ ఇబ్బందులు కలగకుండా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ఇరాన్ యుద్ధం భారత్‌లో చమురు ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశ ప్రజలకు ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో చర్చలు జరిపారు. ఎల్‌పీజీ ఉత్పత్తులు, సరఫరాపై సమీక్ష జరిపారు. ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదని ప్రధాని మోదీ మంత్రులకు తెలిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు పరిశ్రమల నుంచి గ్యాస్‌ను మళ్లించడం ద్వారా ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఇరవై ఒక్క రోజుల తర్వాత బుకింగ్‌లు జరిగేవి, ఇప్పుడు25 రోజులకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలానే ఎల్పీజీ ఉత్పత్తిని 10 శాతం పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో దాదాపు రెండున్నర లేదా మూడు రోజుల్లో వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగేది, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సమయం పడుతుందని వర్గాలు తెలిపాయి. అన్ని శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి, దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఎల్‌పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్‌పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. ఎల్‌పీజీ సరఫరా విషయంలో సమస్యలను అర్థం చేసుకునేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు వివిధ రెస్టారంట్ అసోసియేషన్లతో మాట్లాడుతాయి. ఇందుకోసం ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో ఓ కమిటీ ఇప్పటికే ఏర్పాటైంది. హోటళ్లు, రెస్టారంట్ల అవసరాలకు తగ్గట్టుగా కమిటీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే కొన్నిరోజుల వ్యవధిలోనే దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తి 10 శాతం మేర పెరిగింది. ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ కన్‌సైన్‌మెంట్ వివిధ వనరుల నుంచి వస్తోంది. కొత్త కన్‌సైన్‌మెంట్ కూడా వచ్చే అవకాశం ఉంది. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం గతంలో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొన్నాం కానీ.. ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణకు ముందువలే భారత రిఫనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. మన ముడిచమురు దిగుమతుల్లో 70 శాతం హర్మూజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర వనరుల నుంచి సమకూరుతున్నాయి. ఇక సంక్షోభం తర్వాత ఇతర దేశాల కంటే మనమే మెరుగ్గా మనం కోలుకుంటాం. అంతేగాకుండా శుద్ధిచేసిన చమురు ఎగుమతులను నియంత్రించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

హిమాయత్ నగర్ లోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీటీడీసీ) కార్యాలయంలో సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరి,ఇతర ఉన్నతాధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పర్యాటక ఆస్తుల వినియోగం, ప్రాచుర్యం, ప్రచారం, ఆదాయ మార్గాలు, హరిత హోటళ్ల నిర్వహణ, పెండింగ్ పనులపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ప్రధాన పర్యాటక ప్రాంతాలలో సూచిక బోర్డులు, ఫుడ్ కోర్టులు, టూరిజం సమాచార కేంద్రాలు వంటి ప్రాథమిక సౌకర్యాల స్థితిగతులపై మంత్రి సమీక్షించారు. బోటింగ్ సౌకర్యాలు, కాటేజీలు, వ్యూ పాయింట్లు, హరితహోటళ్ల నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, పర్యాటకుల సంఖ్య పెరిగేలా, వారికి మరింత సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రపంచ పర్యాటక ముఖ చిత్రంలో తెలంగాణ కీలక స్థానంలో ఉండాలనే సీయం రేవంత్ రెడ్డి అకాంక్షలకు అనుగుణంగా పర్యాటక రంగ అభివృద్ధి, బ్రాండింగ్, ప్రమోషన్, ప్రచారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఒష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి తెలంగాణను ఆకర్షణీయమైన టూరిజం గమ్యస్థానంగా తీర్చిద్దేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని చెప్పారు. పర్యాటక ప్రచారంపై ఆయా రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేసి వాటికి ధీటుగా మన పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖ పర్యాటక ప్రదేశాలకు పర్యాటకులు సులభంగా చేరుకునేలా సూచిక బోర్డులను (డైరెక్షన్ సైనేజ్) ఏర్పాటు చేయాలని, సాధ్యమైనంత త్వరగా వీటిని పూర్తి చేయాలన్నారు. కేవలం దారి చూపడమే కాకుండా, ఆయా ప్రాంతాల చరిత్ర, ప్రాధాన్యతను బోర్డులపై క్లుప్తంగా వివరించాలని తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు, కళాకారులను ప్రోత్సహించేందుకు పర్యాటక కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. మన కళలు, మన భాష, మన సంస్కృతి మన అస్తిత్వానికి ప్రతీకలు. వాటిని పరిరక్షించుకుంటూ భావితరాలకు అందించేందుకు కృషి చేయాలి. కళాకారులకు తగిన గుర్తింపు, ఆర్థిక చేయూత అందించే దిశగా చర్యలు ఉంటాడాలి. ప్రసిద్ధ ప్రదేశాల్లో హంపి థియేటర్లు నిర్మించాలని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆయా రూట్లలో నడుస్తున్న బస్సుల వివరాలను, ఆదాయంపై మంత్రి ఆరా తీశారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం పర్యాటక ప్యాకేజీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేయడంతో గణనీయంగా ఆదాయం తగ్గిందని మంత్రికి

అధికారులు సర్ది చెప్పే ప్రయత్నం చెప్పగా మంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి బస్సులను కొనుగోలు చేశామని, వాటిని నిరుపయోగంగా ఉంచడం వల్ల ఆదాయం కోల్పోవాల్సి వస్తుందని, స్పెషల్ ప్యాకేజీలు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి, ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా చేపట్టిన సుమారు 84 పనుల పురోగతిపై ప్రాజెక్ట్ ల వారీగా సమీక్ష నిర్వహించారు. పరిపాలనాపరమైన అనుమతులు మంజూరై... ఇంకా టెండర్ల దశలో ఉన్న, పనులు ప్రారంభం కాని వాటిపై ఆరా తీశారు. ప్రభుత్వ అనుమతుల వచ్చిన వెంటనే టెండర్లు పిలచి, త్వరితగతిన పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రధాన కార్యాలయం నుంచి రోజువారీ నివేదిక తెప్పించుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనులను మరింత వేగవంతం చేయాలని అన్నారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా నిరర్థకంగా ఉన్న పర్యాటక స్థలాలను వినియోగంలోకి తెచ్చి ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను అన్వేషించాలని, దీనికి సంబంధించి ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఆ స్థలాల్లో పర్యాటకులకు హోటల్స్ నిర్మాణం, ఆతిథ్యం, వెల్నెస్ సెంటర్, అమ్యూస్మెంట్ పార్క్ వంటి ఏర్పాటుకు ఉన్న అవకాశాలు, సాధ్యసాధ్యాలను పరిశీలించాలని సూచించారు.-----------

# ఇంధన ధరలు దిగి వస్తాయి

➢ మొదటి పేజి తరువాయి

సాధించడానికి చేరువలో ఉన్నామని, ఇరాన్‌పై దాడిని, మధ్యప్రాచ్యంలోని చెడును వదిలించడానికి అమెరికా చేసిన విహారయాత్రగా ట్రంప్ అభివర్ణించారు. ఆ విహారయాత్ర స్వల్పకాలికంగానే ఉంటుందని తెలిపారు. మియామి గోల్ఫ్ క్లబ్‌లో రిపబ్లికన్ చట్ట సభ్యులతో జరిగిన సమావేశంలో ట్రంప్ ప్రసంగించారు. 'ఇరాన్ యుద్ధం ఈ వారంలోనే ముగుస్తుందా' అనే ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. 'లేదు. కానీ త్వరలోనే ముగుస్తుంది' అని జవాబిచ్చారు. 'మా సైనిక లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా పెద్ద అడుగులు వేస్తున్నాం. ఇరాన్‌లోని బలగాలను పూర్తిగా తుడిచిపెట్టేశాం. అంతర్జాతీయ చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. అలా చేస్తే ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేస్తాం' అని ట్రంప్ హెచ్చరించారు. మెరికా, ఇజ్రాయెల్‌పై దాడిని పొడిగించేందుకు ఇరాన్‌కు తగినంత సామర్థ్యం లేదు కాబట్టి, యుద్ధం త్వరలోనే ముగిసిపోతుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడంతో ఆయన వారసుడిగా మొజ్తాబా ఖమేనీ ఎంపికైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబాను ఎంపిక చేయడం పట్ల తాను చాలా నిరాశ చెందానని, అయితే కొత్త సుప్రీం లీడర్‌పై దాడి చేసే ఉద్దేశం తనకు లేదని ట్రంప్ తెలిపారు.

# రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

➢ మొదటి పేజి తరువాయి

కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు

సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. రంగనాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుంచి ఎల్ఎం 4, ఎల్ఎం 6 ద్వారా కాలువ పనులను పూర్తి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

➢ మొదటి పేజి తరువాయి



కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం గురించి చర్చ జరుగుతున్న సమయంలో సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో ప్రస్తుతం స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి

మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు. డిప్యూటీ స్పీకర్ లేకుండా సభ ఎలా నడుస్తుందో దేశ ప్రజలు చూడాలని అన్నారు. మైక్‌ని కూడా ఆయుధంగా వినియోగి స్తున్నారని అన్నారు. ఎన్‌డిఎ సభ్యులకు మాట్లాడేందుకు అనుమతినిస్తున్నారని, కానీ ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మైక్‌ని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో హుందాగా మెలగడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు

ఆరోపించారు. ఈ క్రమంలో గతంలో ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఘటనను ప్రస్తావించారు. ప్రధాని మోదీ దగ్గరకు వచ్చిన రాహుల్.. ఆలింగనం చేసుకొని వెళ్లి తన సీట్లో కూర్చున్నారు. అనంతరం తోటి ఎంపీలను చూసుకుంటూ కళ్లు ఎగరవేశారు. అటువంటి నేతను ఎప్పుడూ చూడలేదు' అని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గతంలో నెహ్రూ చెప్పిన నాటి స్పీకర్ జీవీ మావలాంకర్‌ను సమర్థిస్తూ మాటలను గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. దీనిపై దీటుగా స్పందించిన ప్రియాంకా గాంధీ.. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.రిజిజు విమర్శలను ఎంపీ ప్రియాంకా గాంధీ తిప్పికొట్టారు. విపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పే విషయాలను అధికార పక్షం జీర్ణించుకోలేక పోతోందన్నారు. గడిచిన 12 ఏళ్లలో ప్రభుత్వానికి దీటుగా నిలిచిన వ్యక్తి రాహుల్ ఒక్కరేనని అన్నారు. నెహ్రూను ఎప్పుడూ విమర్శించే వాళ్లు అకస్మాత్తుగా ఆయన్ను ప్రశంసించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అందుకే తనకు నవ్వు వస్తోందన్నారు. నిరంతరం నెహ్రూను ఆడిపోసుకుంటున్న వారు ఆయన గురించి మాట్లాడంతో నవ్వు ఆపుకోలేక పోయానని అన్నారు. అయితే, ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సభలో లేని సమయంలో ఈ చర్చ జరిగింది. ఆ సమయంలో స్పీకర్ స్థానంలో టిడిపికి చెందిన తెన్నేటి కృష్ణప్రసాద్ ఉన్నారు.

# దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

➢ మొదటి పేజి తరువాయి

కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులోని ఆధ్యాత్మిక, చారిత్రక నగరమైన మధురైకి కేంద్రం అంతర్జాతీయ స్థాయి గుర్తింపునిచ్చింది. మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం దక్షిణ తమిళనాడు అభివృద్ధికి సరికొత్త రెక్కలు తొడిగింది. దీనివల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా, మధురై చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక, విద్యా , వైద్య హబ్‌లకు అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ౣశవ్యాప్తంగా రైళ్ల రద్దీని తగ్గించి, రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు రూ. 4,474 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని సాయింతియా-పాకూర్ , సంత్రాగచి-ఖరగ్‌పూర్ విభాగాల్లో నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ అదనపు లైన్ల వల్ల కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, బొగ్గు , ఇతర సరుకు రవాణా కూడా వేగవంతం కానుంది. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. రవాణా రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఫోర్ లేన్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-752డి పరిధిలో బద్నావర్ నుండి తిమర్వానీ వరకు 80 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఈ రహదారి ఉజ్జయిని నగరాన్ని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో నేరుగా అనుసంధానిస్తుంది. దీనితో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ విమానాశ్రయాన్ని ఫరీదాబాద్‌తో కలిపే ఎలివేటెడ్ రోడ్డు ప్రాజెక్టును కూడా ఆమోదించారు. ఈ నిర్ణయాలన్నీ కలిపి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని అశ్వినీ వైష్ణవ్ అన్నారు.

# మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

➢ మొదటి పేజి తరువాయి

రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి. కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభుత్వం ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై చర్యలు తీసుకుంటుంది.డ్రగ్స్ మహమ్మారి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ దుష్ప్రభావాలపై కళారూపాల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇదిలావుంటే రాష్ట్రంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాత్రను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్జడెట్ వినియోగం, వచ్చే ఏడాది బ్జడెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. విభాగాల వారీగా అధికారులు బ్జడెట్ ప్రతిపాదనలు సమర్పించగా వాటిలో పలు మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేయించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక్క రూపాయి కూడా. పెండింగ్ పడకుండా, వెనక్కి పోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. గత ప్రభుత్వ నిర్ణయాల కారణంగా గ్రామాలకు కేంద్ర నిధులు చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని, ఈనేపథ్యంలో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటాను సాధించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. కేంద్రానికి రాష్ట్రం భారీగా పన్నులు చెల్లిస్తున్న నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులను సమర్థంగా సాధించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు చేస్తే అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉండవన్నారు. ముఖ్యంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు పెండింగ్లో ఉన్నాయని, అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లు సమర్పించి వాటిని త్వరగా విడుదల చేయించు కోవాలన్నారు. 99 రోజుల ప్రణాళికల్లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. జిల్లాల వారీగా నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనాలను త్వరితగతిన పూర్తి వేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాటికి ఈ భవ నాలను ప్రారం భించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆనంతరం వాటర్ షెడ్ డెవలప్మెంట్ కార్యక్రమంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆదివాసి, ఏజన్సి, గిరిజన ప్రాంతాల్లో అనేక వాగులు ఉన్నప్పటికీ వేసవికాలంలో సాగు, తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.

## కన్నబిట్టను అమ్ముకున్న దంపతులు

**కామారెడ్డికి చెందిన దంపతుల కొనుగోలు**

**ఆరా తీయడంతో వెలుగులోకి అమ్మకం వ్యవహారం**

మెదక్,మార్చి10 జిల్లాలో దారుణం జరిగింది. డబ్బుల కోసం పుట్టిన వారం రోజులకే కన్న కొడుకును తల్లిదండ్రులు అమ్ముకున్నారు. హవేలీఘనాపూర్ మండలం లింగసానిపల్లి తండాకు చెందిన ఓ గిరిజన మహిళ గత నెల 10వ తేదీన పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే డబ్బులు అవసరం కావడంతో వారం రోజులకే ఆ బిడ్డను కామారెడ్డి జిల్లాక చెందిన దంపతులకు అమ్మేశారు. అయితే, అంగన్‌వాడీ కేంద్రం నుంచి గుడ్లు, ఆహారం తీసుకోవడానికి గిరిజన మహిళ వెళ్లకపోవడంతో ఆరా తీసేందుకు అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు వారింటికి వెళ్లింది. అయితే ఇంటికి తాళం వేసి ఉండటంతో అనుమానం వచ్చి ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో విచారణ చేపట్టిన ఐసీడీఎస్ అధికారులు.. సదరు గిరిజన దంపతులను వేరే గ్రామంలో గుర్తించారు. వారిని పట్టుకుని బిడ్డ ఏదని ప్రశ్నించగా.. కామారెడ్డికి చెందిన దంపతులకు బిడ్డను రూ.1.7 లక్షలకు అమ్మేసినట్లు వెల్లడించారు. దీంతో వారిని తీసుకెళ్లి హవేలీఘనాపూర్ పోలీసులకు అప్పగించారు.

## ఆమనగల్ పట్టణంలో విజయవంతమైన 5కే రన్

- అమంగల్ మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్




మెట్రో ఉదయం అమంగల్ ప్రతినిధి రమేష్ మార్చి 10
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ పట్టణంలోరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 99రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా 5కే రన్ కార్యక్రమం గాంధీ విగ్రహం నుండి ప్రారంభమై అక్కడి నుంచి అమంగల్ మార్కెట్ యార్డ్ నుంచి ఎమ్మార్వో ఆఫీసు నుండి ఆమనగల్ పురవీధుల గుండా 5కే రన్ విజయవంతం జరిగినది అని మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ తెలిపారు, ఈ కార్యక్ర మంలో మునిసి పల్ చైర్మన్ పత్య నాయక్ వైస్ ఛైర్పర్సన్ తల్లోజు గీతా ఆచారి, సీఐ జానకి రామ్ రెడ్డి మరియు కౌన్సిలర్ లు, MEO మరియు పట్టణ యువత మరియు మునిసిపల్ మేనేజర్ ఆంజనేయులు శానిటరీ ఇన్స్పెక్టర్ రమేశ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన సాయిరాం రెడ్డి..



కుత్బుల్లాపూర్ మార్చి10 (ఉదయం ప్రతినిధి):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 282 చింతల్ డివిజన్ పరిధి లో సావిత్రి భాయ్ పూలె వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన సాయి రామ్ రెడ్డి.సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి,అణగారిన వర్గాల్లో విద్యావ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత కే.సాయిరాం రెడ్డి తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో గేదెలకు వ్యాధి నిరోధక టీకాలు



చిట్యాల మార్చి 10 మెట్రో ఉదయం.
మంగళ వారం రోజున చిట్యాల మండల్ లోని 3 నెలలు పై పడిన దూడలకు, ఆవులు, గేదెలకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగినది . ఇట్టి కార్యక్రమాన్ని చిట్యాల గ్రామ సర్పంచ్ గారు తౌటం లక్ష్మి - అంతులు ,వార్డ్ మెంబెర్ నవీన్ గార్లచే పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యం లో ప్రారంభించడం జరిగినది. ఇట్టి కార్యక్రమాన్ని చిట్యాల్ మండల పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గారు కోరడం జరిగినది. చిట్యాల ప్రాంతీయ పశువైద్య శాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. వెంకన్న మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు వేయడం వలన వ్యాధి నుంచి రక్షించుకోవడమే కాకుండా పశువులు ఆరోగ్యంగా ఉండి పాల దిగుబడి పెరుగుతుంది అని సూచించడం జరిగినది. అలాగే ఈ కార్యక్రమం లో పాల్గొన్న చిట్యాల మండల పశు వైద్య అధికారి డా. అజయ్ అప్పని గారు మాట్లాడుతూ చిట్యాల మండలం లోని దాదాపు 135 పశువులకు టీకాలు వేయడం జరిగినది అని, అలాగే మండలం లోని అన్ని గ్రామాలల్లో ఈ నెల 10 వ తేదీ నుంచి వచ్చే నెల 9 వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు .అలాగే మండలం లోని అన్ని గ్రామాలలోని పశువుల పెంపకం దారులు ఈ కార్యక్రమాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సర్పంచ్ తౌటం లక్ష్మి- అంతులు ,వార్డ్ మెంబెర్ నవీన్ లతో పాటు అసిస్టెంట్ డైరెక్టర్ డా. వెంకన్న, వెటర్నరీ సర్జన్ డా. అజయ్ అప్పని లతో పాటు పశు వైద్య సహాయ సిబ్బంది కవిత , దివ్య , కరుణాకర్, రాజేందర్ రెడ్డి, లక్ష్మణ్ మరియు రైతులు పాల్గొనడం జరిగినదిలి.

## దాతృత్వం చాటుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్



సూర్యాపేట జిల్లా మెట్రో ఉదయం ప్రతినిధి
హుజూర్ నగర్ పట్టణానికి చెందిన తురక నరేష్ గుండెజబ్బు తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ హాస్పిటల్ ఖర్చులకు గాను రూ.5 వేల రూపాయలు నగదు అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. తన అనుచరుల ద్వారా బాధితునికి మంగళవారం ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ పొలిశెట్టి వెంకటేశ్వర్లు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సగభాగం వాటా సాధించాలి

- వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్
- సావిత్రిబాయి పూలే కు వరంగల్ బార్ ఘన నివాళులు

హనుమకొండ మార్చి 10 మెట్రో ఉదయం ప్రతినిధి
రెండు వందల ఏండ్ల క్రితమే మహిళా అభ్యున్నతికి విద్య నేర్పడంతో పాటు, సామాజిక రుగ్మతలను రూపుమాపి అవనిలో సగమైన మహిళా సమాజం గౌరవంగా బ్రతకడం కోసం మాతా సావిత్రిబాయి పూలే చేసిన త్యాగపూరిత పోరాట స్ఫూర్తితో మహిళా న్యాయవాదులతో పాటు మహిళా సమాజం అన్నిటిలో సగభాగం వాటా సాధించాలని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ల సంయుక్త కార్యదర్శులు రేవూరి శశిరేఖ, రేణిగుంట నాగేంద్రల అధ్యక్షతన సావిత్రిబాయి పూలే హాల్ లో మంగళవారం జరిగిన సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. ఆధిపత్య వర్గాల అఘాయిత్యాలు కొనసాగుతున్న 200 ఏండ్ల క్రితమే మహిళా అభ్యున్నతికి కృషి చేసిన పూలే దంపతులను స్ఫూర్తిగా తీసుకొని అంబేద్కర్ రాజ్యాంగంలో మహిళా అభివృద్ధికి ఎన్నో హక్కులను కల్పించాడని ఆ హక్కుల ద్వారా మరింత చైతన్యమై ఐక్యతతో న్యాయ వ్యవస్థలో మహిళలు రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ మహిళా సంయుక్త కార్యదర్శులు రేవూరి శశిరేఖ, రేణిగుంట నాగేంద్ర మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మొదలుకొని ఎందరో త్యాగపలంగా మహిళలకు విద్యతో పాటు ఎన్నో హక్కులు కల్పించబడ్డాయని, అయినా కూడా ప్రజాస్వామ్యంలో కీలకపాత్ర పోషించే న్యాయవ్యవస్థలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేదని, ఆయా పదవుల్లో మహిళలకు దక్కాల్సిన వాటా దక్కకపోవడం బాధాకరమని అన్నారు. బార్ కౌన్సిల్, బార్ అసోసియేషన్ లలో వాటా సాధించినట్లే ప్రభుత్వం నియమించే జి.పి, ఎజిపి, పి.పి తదితర టెన్యూర్ పదవుల్లో మహిళా వాటా కోసం ఐక్యంగా పోరాడి సాధించుకున్నపుడే సావిత్రిబాయికి



నిజమైన నివాళి అర్పించనట్లవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ మహిళా న్యాయవాదులు ఐక్యంగా పోరాడి న్యాయవాద రక్షణ చట్టం, అడ్వకేట్ అకాడమీ సాధించుకోవాలని, న్యాయవాద వృత్తిలో నమోదు చేసుకున్న మహిళ న్యాయవాదులకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ స్టైఫండ్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు మైదం జయపాల్, నలిగంటి శివప్రసాద్, కె నిర్మలా జ్యోతి, మహేందర్, తోట అరుణ, కొక్కొండ రమేష్, ఐ ఎల్ పి ఎ నాయకులు సాయిని నరేందర్, విలాసాగరం సురేందర్ గౌడ్, జన్ను పద్మ, న్యాయవాదులు గోపిక రాణి, పద్మలత గౌడ్, జలజ, సిరిమల్ల అరుణ, లలిత కుమారి, రత్న మంజుల, శ్రీలత, గంధం శివ, ఐత ప్రసాద్, నాగేంద్రచారి, నరసింగరావు, పద్మ యాదవ్, సరిత, సుకన్య, దీప, వీణ, జయశ్రీ, శృతి, ప్రవీణ, అనిత, సౌందర్య, అంజలి, కవిత తదితరులు పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



## మైనారిటీ బాలికల గురుకులంలో ఆర్‌బిఎస్‌కే వైద్య పరీక్షలు



ఆత్మకూరు,హన్మకొండ జిల్లా మెట్రోఉదయం / ములుగు:జిల్లా ములుగు మండలం లోని దేవగిరి పట్టణంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆర్బిఎస్కే ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, శ్రీలత, ఆర్ బి ఎస్ కే వైద్య బృందం ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మల్లికార్జున్ డాక్టర్ శ్రీలత అలాగే వైద్యులు డాక్టర్ అరవింద డాక్టర్ మనోహర్ డాక్టర్ పవన్ డాక్టర్ వినోద్ డాక్టర్ జాన్సన్ డాక్టర్ సునీత డాక్టర్ ప్రవీణ్ రెడ్డి డాక్టర్ సుజిత్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ తిరుపతి పాఠశాల హెల్త్ సూపర్వైజర్ దీపిక, ఫార్మసీ ఆఫీసర్ మాధురి ఏఎన్ఎం సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం చైర్మన్‌కి ఘన సన్మానం



రాయికల్, మార్చి 10 (మెట్రో ఉదయం ):
వందేమాతరం యూత్ రాయికల్ ఆధ్వర్యంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ ను మరియు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచిన ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మరియు యువత మంచి సేవల కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, రాకేష్ నాయక్,పుర్రె శ్రీధర్, ప్రెస్ క్లబ్ జెఏసి అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ నాయకులు మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, తోపారపు సురేష్, కునారపు భూమేష్, యూత్ సభ్యులు లింగంపెల్లి శంకర్, చింతకుంట రాజేష్, చిలుక సత్యానంద్ ,బద్దిన పెల్లి ప్రశాంత్, కుంచాలు ప్రవీణ్ ఆడేపు మనోజ్ భిమానాతి రాజు, మిట్టపల్లి శ్రీనాథ్, వాసాలరాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులను గౌరవించే విద్యార్థులకు మంచి భవిష్యత్తు



రాయికల్,మార్చి 10 (మెట్రో ఉదయం):
ఉపాధ్యాయులను గౌరవించే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని సర్పంచి తలారి నాగమణి అన్నారు. రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడారు. చిన్నతనం క్రమశిక్షణ అలవార్చుకోవాలని సూచించారు ఎక్కువ మార్కులు సాధించి... మండల టాపర్లు గా నిలువాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, ఎఎపిసి చైర్మన్ శ్యామల,నాయకులు తలారి రాజేష్,వేముల మధు, కల్వకోట కార్తీక్, వేముగంటి గిరిధర్, అంతడుపుల గంగారాజం, సిద్దె గంగారాజం, కొండూరి రజనీకాంత్, రాపర్తి నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఘనంగా సన్మానం



హనుమకొండ మార్చి 10 మెట్రో ఉదయం ప్రతినిధి
హన్మకొండ జిల్లా కేంద్రంలో సామాజిక మహిళా న్యాయ వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళ ల సన్మాన కార్యక్రమం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా ఉమా రాజేందర్ గౌడ్ తో పాటు మహిళలకు ఘనంగా సన్మానం జరిగింది ఈ సందర్భంగా మహిళా న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ఒక కుటుంబం ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలంటే ఆ ఇంటి ఇల్లాలే ప్రధాన కారణం అలాగే ఈ దేశం ఆర్థికంగా అభివృద్ధి సాధించాలంటే ఈ దేశానికి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కూడా మహిళ ను చేసు కోవలసిన భాధ్యత మహిళల మీదే ఉంటుంది దేశ రాష్ట్ర జనాభా లో దాదాపు 50%పైన మహిళా జనాభా కలిగి ఉన్నాం రాష్ట్ర దేశ రాజకీయాలలో మహిళలు తమ ఓట్లను తాము వేసుకోగలిగితే రాష్ట్రాన్ని దేశాన్ని పాలించే సత్తా మనకు వస్తుంది అంబేద్కర్ మహా శయుడు ప్రతి వయోజనునికి ప్రతి ఒక్కరికీ ఓటువేసుకోగలిగే చక్కటి అవకాశం కల్పించారు ఈ దేశం లో ఉండే పేదవారికి గాని అఘర్బ శ్రీమంతునికి గాని ఓటు అనే సమాన హక్కును కలిపించడం ఆ మహాత్ముడు అందించిన గొప్ప అవకాశం గా చెప్ప వచ్చును పార్టీల కతీతంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న మహిళలకు మన ఓటును నిజాయితీ గా వేసి గెలిపించాలని అప్పుడే ఈ దేశం నీతి నిజాయితీ గా ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది మహిళలు ప్రజలు ఆత్మగౌరవంగా నివసిస్తారు అని ఉమా రాజేందర్ గౌడ్ తెలిపారు

## పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థి



రాయికల్,మార్చి 10 (మెట్రో ఉదయం):
రాయికల్ మండలం రామాజీపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేసిన పూర్వ విద్యార్థి సంఘ మోహన్ మార్చి 14వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు మంచి ఉత్తీర్ణతతో సాధించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, ఏఎంసీ చైర్మన్ యుద్ధం లక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రమేష్, విజయ్ కుమార్, కిరణ్, జయదేవ్ వర్మ,రమ, జ్యోతి, యశోద, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన ఉమ్మడి వెల్గటూర్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్





వెల్గటూర్ మార్చి 10(మెట్రో ఉదయం )
వెల్గటూర్ మండల పరిధిలో గత 15 రోజులుగా నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. మంగళవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో మొదటి బహుమతి ముత్తునూర్, రెండో బహుమతి మొక్కట్రావుపేట గ్రామాలు విజయం సాధించాయి. దీనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వెల్గటూర్ సర్పంచ్ బండమీద కవిత గోపి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మీరు నరేష్ గౌడ్, బండారి రాజేందర్, ఆర్గనైజర్ వడకపురం రాజు, ఎనగందుల నరేష్,ఉప సర్పంచ్ అక్రమ్,శ్రీను, శ్రావణ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ చైర్మన్ పావని రమేష్ గౌడ్‌కు ఐఎన్టీయూసీ ఘన సన్మానం



చౌటుప్పల్, మార్చి 10(మెట్రో ఉదయం)
ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోదుగాల పావని రమేష్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు. ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్ శాలువా కప్పి చైర్మన్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చైర్మన్ పావని రమేష్ గౌడ్ నాయకత్వంలో మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు చామట్ల శ్రీనివాస్, చౌటుప్పల్ మున్సిపల్ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు ముత్యాల గణేష్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా, చౌటుప్పల్ చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు బోదుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్, వెలుగు రాంబాబు, ఐఎన్టీయూసీ భవన నిర్మాణ కార్మిక నాయకుడు దంటిక లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో విద్యుత్ సమస్యలు... ట్రాన్స్కో ఏఈకి వినతిపత్రం



చౌటుప్పల్, మార్చి 10(మెట్రో ఉదయం)
చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని 17వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ట్రాన్స్కో ఏఈ సతీష్ కి వినతిపత్రం అందజేశారు. 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి-సాయిలు అధికారిని కలిసి వార్డులో తరచుగా ఎదురవుతున్న విద్యుత్ అంతరాయాలు, లైన్ సమస్యలను వివరించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాధవి గోపాల్, 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్కే యూసుఫ్, చౌటుప్పల్ మున్సిపల్ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు ముత్యాల గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



చౌటుప్పల్, మార్చి10(మెట్రో ఉదయం)
ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి ఆధ్వర్యంలో సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచందర్ హాజరై మాట్లాడుతూ, భారతదేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా నిలిచారని అన్నారు. సమాజంలోని అనగారిన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. నేటి యువత ఇలాంటి మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు ఉదరి వెంకటేష్ మహజన్, మండల అధ్యక్షుడు ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు చీమకండ్ల శ్రీనివాస్, మండల నాయకులు బర్రె సుధాకర్, చేకూరి బాబు, ఎమ్మార్పీఎస్ పంతంగి గ్రామ శాఖ అధ్యక్షుడు బోయ శ్రావణ్ కుమార్, బోయ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.


## 17వ వార్డు కౌన్సిలర్ ఉమామహేశ్వరి - సాయిలుకు ఘన సన్మానం

- ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్ చేతుల మీదుగా శాలువా సత్కారం



చౌటుప్పల్, మార్చి10 (మెట్రో ఉదయం)
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు కౌన్సిలర్‌గా బాధ్యతలు స్వీకరించిన చింతల ఉమామహేశ్వరి- సాయిలు ని ఐఎన్టీయూసీ నాయకులు ఘనంగా సన్మానించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో కౌన్సిలర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్ శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు చామట్ల శ్రీనివాస్, చౌటుప్పల్ మున్సిపల్ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు ముత్యాల గణేష్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా, చౌటుప్పల్ చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు బోదుల యాదగిరి, ఐఎన్టీయూసీ భవన నిర్మాణ కార్మిక నాయకుడు దట్టిక లింగస్వామి, కాంగ్రెస్ నాయకుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాల పంపిణీ



చిట్యాల ,నల్లగొండ: మార్చి 10 (మెట్రో ఉదయం):
చిట్యాల మున్సిపాలిటిలోని వెంకటాపురం (ఆరవ వార్డు)లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరాన్ని మంగళవారం చిట్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువైద్య శాఖ నిర్వహిస్తున్న ఈ శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకుని తమ పశువులను వ్యాధుల నుంచి రక్షించుకోవాలని సూచించారు. అనంతరం సుమారు 101 పశువులకు పశువైద్య సిబ్బంది గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జెర్రిపోతుల సత్యనారాయణ, వెటర్నరీ డాక్టర్లు వి. అభినవ్, అమరేందర్, పశువైద్య గణాంక అధికారి శ్రీనివాస్, పశువైద్య సిబ్బంది మల్లారెడ్డి, సత్యనారాయణ, నర్సింహం, వెంకన్న, సతీష్, సత్తయ్యతో పాటు పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం..




చిట్యాల నల్లగొండ మార్చ్ 10 (మెట్రో ఉదయం):
చిట్యాల మండలంలోని సుంకెనపల్లి, ఆరేగూడెం, ఏపూరు, బొంగోనిచెర్వు గ్రామాలలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా మంగళవారం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు చేపట్టారు. ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు ఆవుల సునిత--యాదయ్య, నాగంపల్లి శ్యాంసుందర్, పాలెం మహేష్, కట్ట ఆశయ్యల ఆధ్వర్యంలో గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. అనంతరం గ్రామాలలోని మురుగు కాల్వలను శుభ్రం చేసి పారిశుధ్య చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ఉపసర్పంచులు కొసనం శేఖర్‌రెడ్డి, సామిడి సాయికృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు దేశగాని లింగస్వామి, తాటికొండ లింగస్వామి, శారద, మాజీ సర్పంచ్ సామిడి మోహన్‌రెడ్డి, కందాటి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశమిలో లాబ్స్‌లో ఎన్డీఆర్ఎఫ్ మాక్ డ్రిల్



చిట్యాల, నల్లగొండ: మార్చి 10(మెట్రో ఉదయం):
చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఉన్న దశమి ల్యాబ్స్‌లో మంగళవారం ఎన్‌డీఆర్ఎఫ్ (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ల్యాబ్స్‌లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులకు ప్రకృతి విపత్తులు, అగ్ని ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స విధానాలను ప్రాక్టికల్‌గా చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ రమేష్ మాట్లాడుతూ అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణనష్టం, ఆస్తినష్టం తగ్గించేందుకు ముందస్తు జాగ్రత్తలు చాలా అవసరమని తెలిపారు. ప్రతి సంస్థలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు ప్రాథమిక రక్షణ చర్యలపై, అత్యవసర పరిస్థితుల్లో ఎలా బయటపడాలనే విషయాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అశోక్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జంగయ్య, జిల్లా ఫైర్ ఆఫీసర్ సాయి దీపక్, కాలుష్య నియంత్రణ మండలి అధికారి పురుషోత్తం, దశమి పరిశ్రమ అధికారులతో పాటు ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్‌లో కులసంఘం పేరుతో రోడ్డును కబ్జా చేసి అక్రమ నిర్మాణం

- అడ్డుకోవాలంటూ డీసీకి వెల్ఫేర్ సభ్యుల ఫిర్యాదు



కూకట్ పల్లి, మార్చి 10 (మెట్రో ఉదయం)
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, కూకట్ పల్లి మండల్, ఆల్విన్ కాలనీ సర్కిల్, వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ రోడ్ నెం.5, బ్లాక్. సిలో రోడ్డు ను యథేచ్ఛగా కబ్జా చేస్తూ కులసంఘం పేరుతో భవనాన్ని నిర్మించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఆ భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడం తో బస్తి వాసులు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. గతంలో అధికారులకు వినతులు అందించడంతో నిర్మాణం పనులు నిలిచిపోయాయి. ఇటీవల భవన నిర్మాణం పూర్తి చేసుకుని మళ్ళీ మందుబాబులకు అడ్డాగా మారడంతో విషయం తెలుసుకున్న చంద్రారెడ్డి మంగళవారం బస్తి నేతలు, కాలనీ వాసులతో పెద్ద ఎత్తున ఉప..కమిషనర్ చాముండేశ్వరిని కలిసి వినతి పత్రాన్ని అందిస్తూ అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేసి బస్తి ప్రజలకు రోడ్డు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బస్తి అధ్యక్షుడు చంద్రారెడ్డి తో పాటుగా నేతలు భగవంత రెడ్డి , కె. వెంకటేష్, ఏ.ప్రభాకర్, పి.శంకర్ రెడ్డి, డి.తిరుపతి రెడ్డి, ఏం.కనకా రెడ్డి, జి.శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో ఏసీబీ రైడ్స్

- 8 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ కమ్యూనిటీ ఆర్గనైజర్ మురళి
- రెండు లక్షల రూపాయలు సంఘానికి ఇప్పిస్తే 10% ఇవ్వాలని డిమాండ్
- ఏసీబీ కార్యాలయం ఆశ్రయించి సమాచారం ఇచ్చిన మహిళలు



కూకట్ పల్లి, మార్చి 10 (మెట్రో ఉదయం)
కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలోని మూసాపేట్ సర్కిల్ లో కమ్యూనిటీ ఆర్గనైజర్ పనిచేస్తున్న మురళి అనే ఉద్యోగి మహిళా దగ్గర్నుండి 18 వేల రూపాయల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడని రంగారెడ్డి రేంజ్ ఎసిబి డిఎస్పి ఆనంద్ తెలిపారు. కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలోని మూసాపేట్ సర్కిల్ మూసాపేట్ డివిజన్లలో సీఈఓ గా పనిచేస్తున్న మురళి డ్వాక్రా మహిళ గ్రూప్ సంఘాలను ఆర్గనైజింగ్ నిర్వహిస్తారు.
రాష్ట్ర ప్రభుత్వం నుండి మహిళలకు వచ్చే సంక్షేమ నిధులు డ్వాక్రా నిధులు సంఘ సభ్యులకు పంపిణీ చేసే క్రమంలో మహిళా సంఘానికి రెండు లక్షల రూపాయలు ఇప్పిస్తే 10% లంచం కావాలని చెప్పడంతో రెండు లక్షలు ఇప్పిస్తే ఫైనల్ గా 18,000 ఇవ్వాలని డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించారని తెలిపారు. అందులో భాగంగానే మూసాపేట్ సర్కిల్ కార్యాలయంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ మురళి పై రైడ్ చేసి మురళి వద్ద నుండి 18 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని గత కొంతకాలంగా కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో, కుత్బుల్లాపూర్ లో విధులు నిర్వహించిన మురళి అక్రమంగా ఎంత సంపాదించాడో వివరాలు సేకరించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఏసీబీ డిఎస్పి ఆనంద్ తెలిపారు

# చెరువులను కాపాడితేనే నగరానికి భవిష్యత్తు ఉంటుంది

- పర్యావరణ పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
- ఆక్రమణలు తొలగించి, కాలుష్యం నివారించి మూసీ నదిని పునరుద్ధరించుకోవలసిన అవసరం ఉంది
- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




కూకట్ పల్లి, మార్చి 10 (మెట్రో ఉదయం)
హైడ్రా పునరుద్ధరించిన నల్లచెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి కూకట్ పల్లి నియోజకవర్గ స్థానిక సమస్యలపై పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కూకట్పల్లి హైదరాబాద్‌లోని అత్యంత శక్తివంతమైన నియోజకవర్గాలలో ఒకటి, విద్యార్థులు, ఉద్యోగుల జనాభా ఎక్కువగా ఉన్న ప్రధాన విద్యా కేంద్రం, నివాస కేంద్రంగా విస్తృతంగా ప్రసిద్ధి చెందిందని. అదనంగా, వేలాది మంది ప్రయాణికులు కూకట్‌పల్లి నుండి ఐటీ కారిడార్‌కు, ముఖ్యంగా హైటెక్ సిటీకి ప్రతిరోజూ ప్రయాణిస్తారు. ఇది మెరుగైన పౌర మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ అవసరమయ్యే ముఖ్యమైన పట్టణ జోన్‌గా మారుతుంది అన్నారు. కూకట్‌పల్లిలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత నివసిస్తున్నారు.

అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టులు, ఫిట్‌నెస్ మౌలిక సదుపాయాలతో కూడిన చక్కటి సముచిత క్రీడా సముదాయాన్నిఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తుందన్నారు. భారీ వర్షాలు, వర్షాకాలంలో కూకట్‌పల్లి, బాలానగర్ ప్రాంతాలలోని అనేక నాలాలు పొంగిపొర్లుతాయి, ఇది సమీప నివాసితులకు తీవ్రమైన ఇబ్బందులు సృష్టిస్తుందని వరదల ప్రమాదాలను కలిగిస్తుందన్నారు. కంచె, చెత్త నివారణ వ్యవస్థలతో పాటు శాశ్వత రసీసీ రిటైనింగ్ గోడల నిర్మాణం వ్యర్థాలను డంపింగ్ చేయకుండా నిరోధించడానికి, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి, చుట్టుపక్కల ప్రాంతాలను రక్షించడానికి సహాయపడుతుంది అన్నారు. హుస్సేన్ సాగర్ కు దారితీసే దిగువ కనెక్టివిటీ వరకు నాలా డ్రైనేజీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయాలని, సరిగ్గా అభివృద్ధి చేయాలని, ఇది భారీ వర్షాలు, వర్షాకాలంలో సజావుగా నీటి ప్రవాహాన్ని సమర్థవంతమైన విపత్తు నిర్వహణను నిర్ధారిస్తుంది అన్నారు. కూకట్‌పల్లి, హైటెక్ సిటీ మధ్య ప్రయాణించే రోజువారీ ప్రయాణికులు తీవ్రమైన ట్రాఫిక్ రద్దీని ఎదుర్కొంటున్నారు. సిగ్నల్ రహిత కారిడార్‌లను అభివృద్ధి చేయడం, రోడ్డు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రధాన జంక్షన్‌లను మెరుగుపరచడం, ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థలను విస్తరించడం వలన ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. వేలాది మంది ఉద్యోగులు, ప్రయాణికులకు కనెక్టివిటీ మెరుగుపడుతుంది అన్నారు. పర్యావరణ స్థిరత్వాన్నిపెంపొందించడానికి, ప్రజా శ్రేయస్సును మెరుగుపరచడానికి, పట్టణ గ్రీన్ పార్కులు, ఎకో పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, సరస్సుల చుట్టూ వినోద ప్రదేశాలు, కూకట్‌పల్లిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను అభివృద్ధి చేయడం వలన నివాసితులకు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, యువత, సీనియర్ సిటిజన్లకు చాలా ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ విషయంలో గతంలో ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ కేటాయించి, ఆ తర్వాత ఆ డిపార్ట్‌మెంట్ స్వాధీనం చేసుకున్న ఉడాసిన్ ముట్‌కు చెందిన భూమిని స్థానిక సమాజ ప్రయోజనం కోసం ఒక పెద్ద పబ్లిక్ ఎకో పార్క్, వినోద గ్రీన్ స్పేస్ అభివృద్ధి కోసం పరిగణించాలని అన్నారు. కూకట్‌పల్లిలో పెద్ద సంఖ్యలో విద్యార్థుల జనాభాను పరిగణనలోకి తీసుకుని, ఆధునిక సాంకేతికతలు, ఉపాధి ఆధారిత శిక్షణ, వ్యవస్థాపకతపై దృష్టి సారించే ప్రభుత్వ మద్దతుతో కూడిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం యువతకు సాధికారత కల్పిస్తుంది, ఉద్యోగ అవకాశాలను పెంచుతుంది అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో కూకట్‌పల్లి ఎల్లప్పుడూ ముఖ్యమైన పాత్ర పోషించింది. మీ దార్శనిక నాయకత్వంతో ఈ కార్యక్రమాలు మౌలిక సదుపాయాలను గణనీయంగా బలోపేతం చేస్తాయి, ప్రజా సమస్యలను పరిష్కరిస్తాయి.

కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి అన్నారు. అదే విధంగా నల్లచెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సీనియర్ నాయకులకు, డివిజన్ అధ్యక్ష్యులకు, మహిళా అధ్యక్షురాళ్లకు, కార్యకర్తలకు, మహిళా సోదరిమనులకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# ప్రతి ఒక్కరు సామాజిక స్పృహ అలవర్చుకోవాలి..





- సామాజిక కార్యకర్త డా:లక్ష్మి వీరమల్లు....

మేడిపల్లి మార్చ్ 10(మెట్రో ఉదయం)
ప్రతి ఒక్కరు సామాజిక స్పృహ అలవర్చుకోవాలని సామాజిక కార్యకర్త డా:లక్ష్మి వీరమల్లు అన్నారు. ఈ మేరకు డా;లక్ష్మి వీరమల్లు దంపతుల కుమారుడు డా:సత్యప్రసాద్ శ్రావనిల వివాహం జరిగిన శుభ సందర్భంగా అమ్మ పౌండషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులను, మాతృ అభయ అనాథ పిల్లల ఆశ్రమ నిర్వాహకులను మంగళవారం ఘనంగా సత్కరిశీచి రెండు అనాథ ఆశ్రమాల వృద్ధులు, చిన్నారులు నూట ఇరవై మందికి భోజనాల నిమిత్తం చిరు సహాయం అందజేసి సహృదయం చాటుకున్నారు. తల్లి తండ్రి ఆలోచన లకు తమ వంతు సహకారం అందిస్తూ ముందుకు సాగె నూతన వధూవరులను రెండు ఆశ్రమాల నిర్వాహకులు ఆశీర్వదిస్తూ ఆనందం వ్యక్తం చేసారు. దశాబ్ద కాలంగా అనాథ ఆశ్రమ నిర్వహణలో తమ వంతు సహకారం అందిస్తూ మిత్రుల ద్వారా కూడా అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న డా: లక్ష్మి వీరమల్లుకి అభినందనలు తెలిపారు.

# గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఇది ఒక మంచి అవకాశం



ఆమనగల్ ఎంపీడీవో కుసుమ మాధురి

మెట్రో ఉదయం అమంగల్ ప్రతినిధి రమేష్ మార్చి 10: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ ఎంపీడీవో ఆఫీసులో తెలంగాణా ప్రభుత్వం మరియు గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక -99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగం గా ఈరోజు 5 రోజుల శిక్షణా కార్యక్రమం ముగించుకొని వచ్చిన గౌరవ సర్పంచ్లకు ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో, శాఖల వారీగా చెప్పటల్సిన పనుల వివరాల గూర్చి మండల్ ఆఫీసర్స్ ఒరియంటేషన్ ఇవ్వడం జరిగింది. గ్రామం లో అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ఇది ఒక చక్కని కార్యక్రమం అని ఆమనగల్ ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు, vo బిల్డింగ్స్, gP బిల్డింగ్స్, అంగన్వాడీ బిల్డింగ్స్, గ్రౌండింగ్ చేయించాలని, ఇంకుడు గుంతలు, ఇన్సిటిట్యూషనల్ soak pits గ్రౌండింగ్, ఇందిరమ్మ ఇండ్లు బిల్స్ పడుతున్నందుకు త్వరగా గృహప్రవేశాలు చేయాల్సింది గా, నర్సరీ నిర్వహణ, పల్లె ప్రకృతి వానలు, బృహత పల్లె ప్రకృతి వనాల మెయింటనెన్స్, స్వచ్ఛదనం, పచ్చదనం, తడి చెత్త పొడి చెత్త నిర్వహణ లో ంవస్త్రతీవస్త్రుఁఅశీఅ షెడ్‌ల వాడుక,ఎండాకాలం లో నీటి ఏద్దటి లేకుండా ప్రణాళికలు, ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని గౌరవ సర్పంచలకు సూచనలు ఇవ్వడమైనది.

ఈ కార్యక్రమం లో అందరు గౌరవ సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులు MPO లక్ష్మణ్, APO మాధవ రెడ్డి, వీజూ పాండు, AE PR అభిషేక్, AE మిషన్ భగీరథ గ్రిడ్ ఇంట్రా శరత్, యాదయ్య, icds supervisor అనిత, AO శ్రీనివాస్ గౌడ్, ikp apm నీరజ తదితరులు పాల్గొన్నారు

## పీర్జాదిగూడలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్ల పంపిణీ





మేడిపల్లి మార్చ్ 10(మెట్రో ఉదయం)
ఉప్పల్ జోన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఉప్పల్ జోన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్రుద్దీన్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రంజాన్ నెలలో మసీదుల్లో నిర్వహించే ఇఫ్తార్ విందుల కోసం ప్రతి డివిజన్‌లో ఒక మసీదుకు లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సహాయంతో మసీదుల్లో సామూహిక ఇఫ్తార్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సోదరభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు,కంటెస్టెడ్ కార్పోరేటర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల మజర్, ముస్లిం మతపెద్దలు,మసీదు కమిటీ సభ్యులు,ముస్లిం సోదరులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



చింతకాని, మార్చి 10 మెట్రో ఉదయం
చింతకాని మండల పరిధిలో పందులపల్లి గ్రామంలో పదవ తరగతి విద్యార్థుల లివీడ్కోలు సమావేశంలి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు లిపద్మావతి , జానకి రాములు పాఠశాల అవసరాల నిమిత్తం లిలి20 కుర్చీలులి మరియు లి10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిలి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లిలిరామారావు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలను మంచిగా రాయాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల పూర్వ విద్యార్థి, డివిజనల్ ఇంజనీర్ లిలినంబూరు రామారావు లి క్రమశిక్షణతో లక్ష్యం వైపు సాగాలని విద్యార్థులకు తెలియజేశారు. గ్రామ పెద్దలు లిలిలింగాల రాంబాబు కూడా విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ పాఠశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థాయిలలో ఉన్నారని గుర్తుచేస్తూ, భవిష్యత్తులో మీరు కూడా అటువంటి స్థాయికి చేరుకోవాలని ఉపాధ్యాయ అన్నారు పాఠశాల హెచ్ఎం లిలిదొండపాటి శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి, ఇష్టంతో చదివితే ఎటువంటి పనిలోనైనా విజయం సాధించవచ్చని, అందరూ విజయపథంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులందరూ పాల్గొని విద్యార్థులను ఆశీర్వదిస్తూ, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

## కుషాయిగూడ హనుమాన్ విగ్రహ నిర్మాణానికి రూ.1,11,111 విరాళం



కాప్రా, మార్చ్ 10 (మెట్రో ఉదయం)
కుషాయిగూడలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ విగ్రహ నిర్మాణానికి కాప్రా కాపు కులాల ఐక్యవేదిక ప్రెసిడెంట్, బీజేపీ సీనియర్ నాయకుడు జి.వి.ఎన్ రావు తమ వంతు సహాయంగా రూ.1,11,111 విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని ఈరోజు జరిగిన కార్యక్రమంలో చల్లా ప్రభాకర్‌కు అందించారు. ఈ సందర్భంగా జి.వి.ఎన్ రావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కుషాయిగూడలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ విగ్రహం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారాలని ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గణేష్ ముదిరాజు, కృష్ణవేణి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 95 వేల నిధులతో చేపట్టిన కామన్ సోక్‌పిట్ ఇంకుడు గుంత నిర్మాణానికి సర్పంచ్ బొప్పిడి గోపాల్, ఎంపీడీఓ సుజాత భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఈసీ వాణి, ఉప సర్పంచ్ బందరి యాదయ్య, వార్డు సభ్యులు రవికుమార్, రమేష్, రామస్వామి, నాయకులు రాములు, రాజు, రమేష్, సాయికుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి, తదితరులు ఉన్నారు..

# హైందవి కాలేజ్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





అంబర్ పేట్, మార్చి 10 (మెట్రో ఉదయం):
చట్ట సభల్లో మహిళలకు అవకాశం కల్పించినప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన స్ఫూర్తి అని, మహిళాలు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని హైందవి కళాశాలల వైస్ చైర్మన్ గడ్డం స్వర్ణలత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, నగర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బర్కత్ పుర హైందవి కళాశాలలో మంగళవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 55 మందిని వివిధ రంగాల్లో రాణించిన మహిళలను ఘనంగా సన్మానించారు. అనంతరం గడ్డం స్వర్ణలత మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడైతే గౌరవింపబడుతారో సమాజం సుభిక్షంగా ఉంటుందని, మహిళలు కేవలం వంటింటికే పరిమితం కాకుండ అన్ని రంగాల్లో రాణించినప్పుడే స్త్రీ జాతికి మనుగడ సాధ్యమని అన్నారు. మహిళలతోనే దేశాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తుంపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాగ్ అంబర్పేట మాజీ కార్పొరేటర్ పద్మావతి డిపి రెడ్డి, దేవిరెడ్డి విజితారెడ్డి, ప్రియాంక, వాణి, ఆపర్ణ, అనుపమ, శాంతి, సుధా, పవిత్ర, పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను వెలికి తీసేందుకు విద్యార్థుల నేతృత్వ సమావేశాలు ఉపయోగపడుతాయి



నాచారం, మార్చి 10 (మెట్రో ఉదయం):
నారాయణ పాఠశాలలో ఘనంగా విద్యార్థుల నేతృత్వం సమావేశాలు నిర్వహించారు. దీనిలో భాగంగా పీపీ1, పీపీ2 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి , ఏజిఎం బాల పరమేశ్వరావు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో నేర్చుకున్నటువంటి పాఠాలు, గేయాలు, నీతి కథలు, రంగులు నేర్చుకొని ఒక రంగుతో ఎన్ని రకాల వస్తువులు, పండ్లు, పూలు, కూరగాయలు మొదలైన వాటి గురించి ఇంగ్లీషులో అనర్గళంగా చెప్పటం ఎంతో ఆనందాన్ని కలిగించిందని వారు తెలిపారు.ప్రతిభను వెలికి తీసేందుకు విద్యార్థుల నేతృత్వ సమావేశాలు ఉపయోగపడుతాయని ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి, బాల పరమేశ్వరావులు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్ మాట్లాడుతూ విద్యార్థులు వారి ఉపాధ్యాయులు తయారు చేసినటువంటి బోధనోపకరణాల సహాయంతో పండుగలు వాటి విశిష్టత గురించి వివరించడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి. హెడ్. మీనా, ఈ- కిడ్జ్, కో-ఆర్డినేటర్ నూర్, ఈ-కిడ్జ్ షాహీన్, ఈ-చాంప్స్ సరిత, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ పూజ, పిఈటి నరేష్, ఏ ఓ మహేందర్, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోవాలి: ఆకుల సతీష్..



కుత్బుల్లాపూర్ మార్చి (ఉదయం ప్రతినిధి):
మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.నిజాంపేట్ గ్రామంలో ప్రభుత్వ భూములు మరియు మేడ్చల్ పెద్ద చెరువులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ గ్రామంలోని సర్వే నెంబర్ 233/22, 23, 24, 25, 26, 27 లో దాదాపు 13 ఎకరాల లావణ్య పట్టా ప్రభుత్వ భూమి ఖాళీగా ఉండటాన్ని కొంతమంది అక్రమంగా వినియోగిస్తూ చిన్నచిన్న షాపులు నిర్మించడంతో పాటు,ప్రభుత్వ అనుమతులు లేకుండా వెంచర్లు చేసి అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు. సుమారు 200 కోట్ల విలువైన ఈ భూమిని అధికార పార్టీ నేతల సహకారంతో ఆక్ర మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ భూమిని తక్షణమే ఫెన్సింగ్ వేసి రక్షించాలని మరియు ప్రజలకు ఉపయోగపడే విధంగా మినీ స్టేడియం కోసం కేటాయించాలని కోరారు. అలాగే నిజాంపేట్‌లోని సర్వే నెంబర్ 109, శ్రీనివాస్ నగర్ కాలనీలో దాదాపు 7.30 ఎకరాల ప్రభుత్వ ఖాళీ భూమిని 2003లో తప్పుడు రాజకీయ సఫర్ కోటా కింద ఎన్‌ఓసీ పొందినట్లు చూపించి కొంతమంది అక్రమంగా కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి తప్పుడు పత్రాలతో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఇదే సందర్భంలో మేడ్చల్ గ్రామంలోని పెద్ద చెరువులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కూడా ఆకుల సతీష్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.సర్వే నెంబర్ 879, 881 పరిధిలో బఫర్ జోన్‌లో విల్లాలు,కాంపౌండ్ వాల్,షెడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నిర్మాణాలు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సంబంధించిన పెట్టుబడులతో ఉన్న శ్రేయస్ లైఫ్ స్పేసెస్ కన్స్ట్రక్షన్ సంస్థ ద్వారా చేపడుతున్నట్లు ఆరోపించారు.2022లో ఎఫ్‌టిఎల్ కోఆర్డినేట్స్ మార్చి అనుమతులు ఇచ్చారని,అలాగే హెచ్ఎండిఏ నుంచి మాన్యువల్ అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపించారు.నవంబర్‌లో జరిగిన జాయింట్ సర్వే రిపోర్ట్‌లో ఈ విషయాలు స్పష్టంగా పేర్కొన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.అందువల్ల జిల్లా ఎడి సర్వే అధికారి ఆధ్వర్యంలో మళ్లీ జాయింట్ సర్వే నిర్వహించి,తక్షణమే నిర్మాణ పనులను నిలిపివేయాలని,బఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని మరియు ఎఫ్‌టిఎల్ కోఆర్డినేట్స్ మార్పుపై విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అరుణ్ రావు,ఈశ్వర్ రెడ్డి,ఎల్ల స్వామి,పాండు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన తోనే సమాజ వికాసం

- సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



జనగామ-కొడకండ్ల, మార్చ్ 10(మెట్రో ఉదయం జిల్లా ప్రతినిధి)
కొడకండ్ల మండల కేంద్రంలో సమాజం లో మాదక ద్రవ్యాలను నిర్మూలించడం తినే సమాజం వికసిస్తుందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీ నీ స్థానిక ఎస్సైరాజు , నార్కోటిక్ ఎస్సైలతో కలిసి పాఠశాల విద్యార్థుల కు యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు డ్రగ్స్ నిర్మూలన పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లి దండ్రుల కు సమాజానికి తమవంతుగా సహకరించాలని కోరారు. అంతరం ఎస్సై రాజు, నార్కోటిక్ ఎస్సై లు మాట్లాడుతూ డ్రగ్స్ కు బానిసలు గా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. అవగాహన ర్యాలీ, సమాజాని కి ఉపయోగపడే ప్ర దర్శనలను ప్రదర్శించారు. కార్యక్రమం లో ఉపసర్పంచ్ ఎండి షన్న, గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు, పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామ స్టులు తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి- బిషప్ సంజయ్ ఆనంద్

- క్రైస్తవులపై దాడులను సహించేది లేదు.
- ఈనెల 24న ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన.



నాచారం, మార్చి 10 (మెట్రో ఉదయం):
మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశము, సమాజము పురోభివృద్ధి చెందుతుందని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బిషప్ సంజయ్ ఆనంద్ అన్నారు. ఈ మేరకు ఎన్సిసి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఉప్పల్ కేకేఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. గత సంవత్సరం హత్య గావింపబడ్డ ప్రవీణ్ పగడాల సంఘటనను నిరసిస్తూ ఈనెల 24న ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎన్సిసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రకటించారు. అనంతరం వివిధ రంగాల్లో నిష్ణాతులైన 25 మంది మహిళ ప్రముఖుల కు పండిత రమాబాయి పేరుతో అవార్డ్స్ అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రసంగికులుగా జ్ఞానమని గువ్వల, ఎన్సిసి ప్రధాన కార్యదర్శి రెవరెండ్ బక్క ఏలియా, మహిళా అధ్యక్షురాలు ప్రసన్న బోల్డ్, రేబేక శ్యామ్, తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున ఈ వేడుకలు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి అండ సీఎం సహాయ నిధి




- బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు..
- రూ.7,75,000/- ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు పత్రాల అందజేత..

కుత్బుల్లాపూర్ మార్చి 10 (ఉదయం ప్రతినిధి): మంగళవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వెంటనే స్పందించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి దాదాపు రూ.7,75,000/- రూపాయలను మంజూరు చేయించగా మంగళవారం ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు సీఎంఆర్ఎఫ్ సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జగద్గిరిగుట్ట డివిజన్..

126 - జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూమ్ నగర్ కు చెందిన లబ్ధిదారులు బేబీ సిద్రా మహేక్ తండ్రి మహమ్మద్ షకీల్.. మంజూరైన : రూ.6.00 (ఆరు లక్షలు)..

సుభాష్ నగర్ డివిజన్..

130 - సుభాష్ నగర్ డివిజన్ సూరారం రాజీవ్ గృహకల్ప కు చెందిన లబ్ధిదారులు కొలు పూరి సాయి గిరిజ తండ్రి కె.రమేష్ రాజు మంజూరైన : రూ.1.00 (లక్ష రూపాయలు)..

కుత్బుల్లాపూర్ డివిజన్..

131 - కుత్బుల్లాపూర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన లబ్ధిదారులు బాణాల ప్రమీల భర్త ప్రమీల రాం కుమార్.. మంజూరైన : రూ.75,000/- ( డెబ్బై ఐదు వేల రూపాయలు)..



ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొలుకుల జగన్,సురేష్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కిషన్ రావు,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్,పోలే శ్రీకాంత్, మాజీ చైర్మన్ వేణు యాదవ్,డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి,సీనియర్ నాయకులు నల్ల వేణు, ముంతాజ్ అలీ, గుబ్బల లక్ష్మీనారాయణ,కిషోర్ చారి, సదానంద్ చారి, మహమ్మద్ ఆజం,మెట్ల శ్రీను,బొంబాయి శ్రీను, ఎండి.నసీరుద్దీన్, నాగరాజు,కళ్ళెం శ్రీనివాస్, విజయ్, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, రమణా రెడ్డి, వెంకటేష్, రాకేష్ జలిగం, నర్సింహా రెడ్డి, జయం చారి మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ మార్చి 10 (ఉదయం ప్రతినిధి): సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు..

## సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన సాయిరాం రెడ్డి..



కుత్బుల్లాపూర్ మార్చి10 (ఉదయం ప్రతినిధి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 282 చింతల్ డివిజన్ పరిధి లో సావిత్రి భాయ్ పూలె వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన సాయి రామ్ రెడ్డి.సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి,అణగారిన వర్గాల్లో విద్యావ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత కే.సాయిరాం రెడ్డి తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడ్డ వాహనాల వేలం పాట

- ఎక్సైజ్ సీఐ బాధ్యనాథ్ చౌహన్



మెట్రో ఉదయం ఆమంగల్ ప్రతినిధి రమేష్ మార్చ్ 10

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ ఎక్సైజ్ ఆఫీసులో ఈరోజు బుధవారం 11 మార్చ్ బుధవారం రోజు ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ,అమంగల్ పరిధిలోని నాలుగు మండలాల్లో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాల వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తుందని ఆసక్తి కలిగిన వారు ఉదయం 10:30 కు ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే వేలంపాట కార్య క్రమం లో ధారావత్ 5000/- చెల్లించి వేలం పాటలో పాల్గొన్న గలరు సీఐ బాధ్యనాథ్ చౌహన్ పత్రికా విలేకరులకు తెలిపారు

## ఘనంగా ఆమనగల్ పట్టణంలో వివేక విద్యా భారతి హై స్కూల్‌లో ఫేర్వెల్ డే

- ముఖ్యఅతిథిగా అమంగల్ సిఐ జానకిరామ్ రెడ్డి




మెట్రో ఉదయం ఆమంగల్ ప్రతినిధి రమేష్ మార్చ్ 10: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మండలం లో వివేక విద్యా భారతి హై స్కూల్ లో ఘనంగా ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్ స్కూల్ యజమాన్యం ప్రిన్సిపల్ మహమూద్ కరెస్పాండెంట్ శ్రీను ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా సైబరాబాద్ పోలీస్ స్టేషన్ ఆమనగల్లు సీఐ జానకిరామ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా సిఐ జానకి రామ్ రెడ్డి స్కూల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులను కోరారు, ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సీతారాం రెడ్డి అమంగల్ మున్సిపాలిటీ కమిషనర్ శంకర్ నాయక్ ప్రముఖ సంఘ సేవకులు ఆమన గల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శ్రీ పాపిశెట్టి రాము శివలింగం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సమాజంలో గురువుల విశిష్టత ఎంతో గొప్పది

- కాంగ్రెస్ నాయకులు కట్టే శ్రీకాంత్ యాదవ్..



కుత్బుల్లాపూర్ మార్చి 10 (ఉదయం ప్రతినిధి): ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వారి విశిష్టత ఎంతో గొప్పదని కాంగ్రెస్ నాయకులు కట్టే శ్రీకాంత్ యాదవ్ అన్నారు.మంగళవారం గిరి నగర్ డివిజన్ పరిధి ఆదర్శనగర్ లోని గాయత్రి గ్రామర్ పాఠశాల,గిరినగర్ లోని బెస్ట్ టెక్నో పాఠశాల ఉపాధ్యాయులను ఆయా పాఠశాలలో కరస్పాండెంట్లు అలివేలు మంగతాయారు, ముక్తార్ తో కలిసి శాలువతో సన్మానించి ప్రోత్సాహక ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తమ సొంత పిల్లల భావించి రత్నాల్లా తయారు చేసే గురువులు ఎంతో గొప్ప వారన్నారు. రేపటి భావి భారత పౌరులను తీర్చిదిద్దే నిత్య పుస్తక శ్రామికులు ఉపాధ్యాయులైన అన్నారు. గురువులను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.. ఈ కార్యక్రమంలో గాయత్రి గ్రామర్ పాఠశాల ప్రిన్సిపాల్ గాయత్రి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి


- తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్..



కుత్బుల్లాపూర్ మార్చి 10 (ఉదయం ప్రతినిధి): రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీల సంక్షేమానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని ముస్లిం ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసిస్తున్నారని జగద్గిరిగుట్ట డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు.పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూంనగర్లోని 'మజీద్ ఏ అక్సా'దర్గా ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న గిఫ్ట్ (తోఫా)లను ముస్లిం సోదర సోదరీమణులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని వారికి సూచించారు. ఈద్గాల, దర్గా ల వద్ద మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, యువ నాయకులు కొలుకుల జైహింద్, మైనార్టీ అధ్యక్షులు ఎండి.అజాం, సీనియర్ నాయకులు ఎండి.మహమూద్, ఏ.వేణు యాదవ్, పి.విట్టల్, ప్రభాకర్ ఆయా దర్గాల మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.


## సావిత్రిబాయి పూలే సేవలు అజరామరం

- మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఐలయ్య గౌడ్..



కుత్బుల్లాపూర్ మార్చి 10 (ఉదయం ప్రతినిధి): విద్యావంతురాలు సావిత్రిబాయి పూలే దేశానికి చేసిన సేవలు అజరామర మని ఆమె స్ఫూర్తితో నేటి తరం మహిళలు ముందుకెళ్లాలని మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య గౌడ్ అన్నారు.మంగళవారం సావిత్రిబాయి వర్ధంతి పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ తన కార్యాలయంలో పలువురు రాజకీయ నేతలు స్థానిక మహిళలతో కలిసి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వం మన దేశంలో విద్యా అవకాశాలు లేని రోజున మహిళలకు విద్య అవసరమని భావించి స్త్రీ విద్య పాపం కాదని కుల, మత వర్గ విభేదాలు లేకుండా స్త్రీలకు పాఠశాల ఏర్పాటు చేసి దేశంలో మొదటిసారిగా స్త్రీలకు విద్యను అందించిన మార్గదర్శి, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే సేవలు మరువలేమన్నారు. మహారాష్ట్ర రాష్ట్రం లో కరువు ప్లేగు వ్యాధి వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడి సేవలందించారని అన్నారు.మహిళల విద్య అవశ్యకత చాలా అవసరమని సమాజాన్ని మార్చే శక్తి విద్యతో జరుగుతుందన్నారు. ఆమె అనేక పాఠశాలలు ఏర్పాటు చేసి బ్రిటిష్ పరిపాలనలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా విశిష్ట సేవలందించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రభుత్వం మహిళలకు విద్యా, పాఠశాలల ప్రాధాన్యత కల్పిస్తున్నారని, పాఠశాల లకు వెళ్లి బాలికలకు స్కూటీలు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. మహిళలు సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ దొంతి చంద్రబాబు, దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అమర్ బాబు, రాష్ట్రీయ ఓబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్, మహిళా నాయకులు జె.మంగ, సులోచన, లక్ష్మి, జయమ్మ, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## భానుర్ కొండపోచమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి



పటాన్ చెరు మార్చ్ 10(మెట్రో ఉదయం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం భానూరు గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ కొండపోచమ్మ దేవాలయంలో మంగళవారం నిర్వహించిన జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక
బుధవారం
11.03.2026

## కామ్రేడ్ రామాంజనేయులు మరణం బాధాకరం

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్..
- భౌతిక కాయం వద్ద నివాళులర్పించిన సిపిఐ శ్రేణులు..



కుత్బుల్లాపూర్ మార్చి 10 (ఉదయం ప్రతినిధి):
జగద్గిరిగుట్ట శాఖ సిపిఐ నాయకులు కామ్రేడ్ రామాంజనేయులు గుండెపోటుతో మరణించడం బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఈ.ఉమామహేష్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన నివాసం వద్ద మృతదేహానికి సిపిఐ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,అయన కుటుంబానికి ప్రాఘాడ సానుభూతి ని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామాంజనేయులు సిపిఐ పార్టీ ఇచ్చే అన్ని పిలుపులో స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం కొరకు పనిచేసాడని గుర్తు చేసుకున్నారు.ఇటీవలే సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య మరణం రోజున చాలా బాధపడి ఇలాంటివి భవిష్యత్తులో జరుగోద్దని అభిప్రాయం వ్యక్తం చేసిన కొద్దిరోజుల్లోనే తమ నుండి దూరం కావడం ఎంతో కలిచివేస్తుందన్నారు.రామాంజనేయులు కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే.స్వామి,సహాయ కార్యదర్శులు డి.రాములు, వి.హరినాథ్ రావ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వంగాల శ్రీనివాస్,ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,సిపిఐ నాయకులు బక్కరి మల్లేష్, ఇమామ్, నర్సింహా, చారి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి 2 లక్షల యాభైవేల రూపాయల ఎల్ఓసిని అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..



కుత్బుల్లాపూర్ మార్చి 10 (ఉదయం ప్రతినిధి):
దమ్ము భవాని అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి వైద్యాపరీక్షల నిమిత్తము ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చెయ్యాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి 2.50 వేల ఎల్ ఓ సి ని మంజూరు చేపించారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలలో చికిత్స పొందినవారు,చికిత్స నిమిత్తము వైద్య సేవలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది కావున ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, అరుణ్, లక్ష్మణ్, రంగా, సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి 12వ వార్షిక మహోత్సవంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి..



కుత్బుల్లాపూర్ మార్చి 10 (ఉదయం ప్రతినిధి):
మంగళవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ మరియు బైరి ప్రశాంత్ గౌడ్ ఆహ్వానం మేరకు రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ మనోహరాబాద్ గ్రామ ప్రజలకు రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం, కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, పూర్ణచంద్రరావు, అంజి ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




- మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.

సంగారెడ్డి జిల్లా (ఉదయం ప్రతినిధి మార్చి 10)
మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళా, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మరియు టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించగలరన్నారు. ఒకప్పుడు కంటే ఇప్పుడు పబ్లిక్ సర్వీసుల్లో మహిళా ఉద్యోగులు, ప్రజాసేవలో మహిళా ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రత్యేకతను చాటుకుంటూ సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారని పేర్కొన్నారు.

మహిళలకు దూరదృష్టి ఎక్కువగా ఉంటుందని, పనులను క్రమబద్ధంగా నిర్వహించే సామర్థ్యం మహిళలలో ఎక్కువగా ఉంటుందని అన్నారు. మహిళలకు ప్రోత్సాహం కల్పించి వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తే అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించ గలరన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను అన్ని విధాల ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అన్ని కార్యక్రమాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని, స్వయం సహాయక సంఘాల మహిళలందరికీ పూర్తి ఆరోగ్య ప్రొఫైల్ రూపొందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే మహిళలు తమ ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళల ఉన్నతి సమాజాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలు, పురుషులు సమానులని అన్నారు. పిల్లలకు మొదటి గురువు తల్లేనని, ఆడ మగ అన్న తేడా లేకుండా పిల్లలను క్రమశిక్షణతో పెంచి మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిపైనే ఉంటుందని పేర్కొన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా మహిళల్లోనే మార్పు రావాలని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు మహిళల పేరిట అందుతున్నాయని తెలిపారు. మహిళలు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని చెప్పారు. ఈ సందర్భంగా మహిళల రక్షణకు సంబంధించిన పలు చట్టాల గురించి ఆమె వివరించారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులకు మేమెంటో, సర్టిఫికెట్ అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు న్యూట్రిషన్ కిట్స్ అందజేశారు. అంతకుముందు పలువురు వక్తలు మహిళా దినోత్సవం ప్రాముఖ్యతపై ప్రసంగించగా, బాలసదనం విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ కుమార్, డిడబ్ల్యూఓ లలిత కుమారి, డిఆర్డీవో జ్యోతి, జిల్లా అధికారులు, డిఎంఅండ్‌హెచ్ఓ, సీడీపీవోలు, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి





పటాన్ చెరు మార్చ్ 10 (మెట్రో ఉదయం)
పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు ఐక్యతకు ప్రతీకలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండల్‌గూడ నేతాజీనగర్ ఖాజా గారిబే నవాజ్ మసీద్ నందు మంగళవారం సాయంత్రం మాజీ ఎంపీపీ నాలకంటి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈనెల 13వ తేదీన పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నాగ మల్లేష్ యాదవ్, చంద్రశేఖర్, జబ్బర్, షాబుద్దీన్ , అక్రమ్, యాసిన్, సోహియల్, గోరి, పద్మ, మేరీ, తదితరులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
- "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా 2కే రన్ ఏర్పాటు...
- 2 కే రన్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మన్.



ములుగు ప్రతినిధి, మెట్రో ఉదయం మార్చి 10:
అందరి భాగస్వామ్యంతో జిల్లాలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ములుగు పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నగరంలో 2 కే రన్ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్ బండారుపల్లి రోడ్డు నుంచి చేపట్టిన ఈ పరుగును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్ర కళ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్ బండారుపల్లి రోడ్డు ప్రధాన మార్గం మీదుగా జీవాంతరావు పల్లి ఎక్స్ రోడ్డు నుండి తిరిగి ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్ వరకు 2 కే రన్ కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి 2కే రన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంచేందుకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటేలా కార్యక్రమాలు అమలు చేయాలని అధికారులకు సూచించారు. వివిధ వర్గాల ప్రజలకు పెద్ద ఎత్తున మేలు చేకూరేలా సమర్థవంతంగా కార్యక్రమాలు అమలు చేయాలని, అందరినీ భాగస్వాములు చేయాలని సూచించారు. నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది ములుగు మున్సిపల్ కు మంచి పేరు తేవాలన్నారు. వైద్య శాఖతో సమన్వయం చేసుకుని మహిళలు అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా, 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నిరోధం కోసం హెచ్.పీ.వీ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించి చక్కటి పేరు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది, యువత, తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ మాసం సహనం, దానం, సహోదర భావానికి ప్రతీక: ఎమ్మెల్యే శ్రీగణేష్





కంటోన్మెంట్, మార్చ్ 10 (మెట్రోఉదయం)
పవిత్ర రంజాన్ మాసం సహనం, దానం మరియు సహోదర భావానికి ప్రతీక అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి కడక్‌పూర్ ప్రాంతం నేతాజీ నగర్‌లో సయ్యద్ అమీర్ ఆధ్వర్యంలో గత 14 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందుకు మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నిష్ఠగా ఉపవాస దీక్ష పాటిస్తారని అన్నారు. భారతదేశంలో అన్ని మతాలకు సమాన గౌరవం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణుల కోసం ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ పవిత్ర దినాల ప్రధాన ఉద్దేశం ప్రజలు దానం, సహనం, సహోదర భావం వంటి గుణాలతో జీవించాలని చెప్పారు. ఇన్నేళ్లుగా ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేస్తున్న అమీర్ భాయ్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్, మారుతి గౌడ్, బల్వంత్ రెడ్డి, అరుణ్ యాదవ్, ప్రభు గుప్త, హైదర్, రియాజుద్దీన్, సదానంద్ తదితరులు మరియు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# ఐ.డి.ఎచ్ కాలనీలో పర్యటించిన జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసి కమిషనర్




సికింద్రాబాద్, మార్చ్ 10 (మెట్రోఉదయం)
99రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా సనత్ నగర్ నియోజక వర్గం బన్సీలాల్ పేట్ ను సందర్శించిన కలెక్టర్ దాసరి హరి చందన, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, ఇతర ఉన్నతాధికారులతో కలసి శిథిలావస్థకు చేరిన వాంబే పథకంలోని భవనాలను కలెక్టర్ పరిశీలించారు. పాత వాంబే పథకంలో నిర్మించిన నాలుగు బ్లాకుల ఇళ్లను వారు పరిశీలించి గోడలు బీటలు వారడం, స్లాబుల నుండి పెచ్చులు ఊడిపడుతుండడం గమనించారు. అనంతరం అంగన్ వాడి, ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం గురించి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. కాసేపు చిన్నారులతో ప్రేమగా ముచ్చటించారు. గాంధీ పట్టణ ఆరోగ్య కేంద్రంలోకి వెళ్ళి, అక్కడ రోజువారీ బయోవేస్ట్ ను వేరుగా చేయాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. రెండు చోట్ల ఉన్న ఖాళీ స్థలంలో పిల్లల పార్కులను అభివృద్ధి చేయాలని జోనల్ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులను పంపించి సమగ్ర రిపోర్ట్ తీసుకొని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు నిపుణులు రిపోర్టుల ఆధారంగా వీటిని కూల్చి వేసి నూతన భవనాలు నిర్మించడమా లేక మరమ్మతులు సరిపోతాయనే అంశం తెలుస్తామన్నారు కలెక్టర్ తో పాటు జీహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కే అలివేలు మంగతాయారు, కవాడిగూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆర్ పుష్పలత, సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం, తాసిల్దార్ పాండు నాయక్, తోపాటు జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది అధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేశం (రాజు), ఐడియచ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంగముత్తు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు దక్షిణామూర్తి, కే. శివకుమార్, జే. వినోద్ కుమార్, ఎల్. సురేష్, నరేందర్, అంబులెన్స్ సురేష్, శ్రీకాంత్, బాలరాజు, తో పాటు పెద్ద సంఖ్యలో ఐడి కాలనీ మహిళలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# కరకగూడెంలో 11న మిషన్ హెల్త్ 100 డేస్ స్పెషలిస్ట్ హెల్త్ క్యాంప్...

- **పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిపుణుల వైద్య శిబిరం**
- **మహిళలు, పిల్లలు, కంటి, ఎముకల వైద్యుల సేవలు అందుబాటులో...**
- **ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4 వరకు వైద్య పరీక్షలు...**
- **మండల ప్రజలు హెల్త్ క్యాంప్‌ను వినియోగించుకోవాలి - డాక్టర్ రవి తేజ...**

కరకగూడెం, మార్చి 10 ( ఉదయం)
కరకగూడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) ఆధ్వర్యంలో తెలంగాణ రైసింగ్ నెంబర్ వన్ కార్యక్రమంలో భాగంగా "మిషన్ హెల్త్ 100 డేస్" స్పెషలిస్ట్ హెల్త్ క్యాంప్ ఈ నెల 11వ తేదీన బుధవారం, నిర్వహించనున్నట్లు పి హెచ్ సి డాక్టర్ పి. రవి తేజ తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరం కరకగూడెం పి హెచ్ సి ప్రాంగణంలో ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందన్నారు... ఈ స్పెషలిస్ట్ హెల్త్ క్యాంపులో ప్రజలకు వివిధ రంగాలకు చెందిన వైద్య నిపుణులు ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నారు. ఇందులో గైనకాలజిస్టులు మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలపై పరీక్షలు చేసి అవసరమైన చికిత్సలు సూచించ నున్నారు. చిన్నపిల్లల ఆరోగ్య సమస్యల కోసం "పీడియాట్రిషన్‌లు" సేవలు అందించనున్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి "ఆప్తమాలజీ " నిపుణులు పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు ఇస్తారు. అలాగే ఎముకలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి" ఆర్థోపెడిక్" వైద్యులు పరీక్షలు చేసి చికిత్స సూచనలు చేస్తారు. సాధారణ ఆరోగ్య సమస్యల కోసం "జనరల్ మెడిసిన్" వైద్యులు అందుబాటులో ఉంటారు. పంటి సంబంధిత సమస్యల కోసం "డెంటల్ స్పెషలిస్ట్" కూడా సేవలు అందించనున్నారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు అవసరమైన ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు కూడా అందించనున్నట్లు వైద్య అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నిపుణుల వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున మండల పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఆరోగ్య సమస్యలకు నిపుణుల వైద్యుల వద్ద పరీక్షలు చేయించుకోవాలని పి హెచ్ సి డాక్టర్ పి. రవి తేజ సూచించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆరోగ్య సేవలను పొందాలని వైద్య సిబ్బంది కోరారు....





## ఈఎస్ఐ హాస్పిటల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




నాచారం, మార్చి 10 (మెట్రో ఉదయం):
నాచారం ఈఎస్ఐ హాస్పిటల్ లో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ మణులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఏఐటియూసి నేషనల్ సెక్రటరీ డాక్టర్ సురవరం విజయలక్ష్మి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ బాబు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించిన అతిథులు ఉమెన్స్ డే ప్రాముఖ్యతను తెలిపారు. ఉమెన్స్ డే స్థాపకురాలైన క్లారా జెట్కిన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం అకాల మరణం చెందిన నర్సింగ్ ఆఫీసర్ బి.జ్యోతి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ -1 డాక్టర్ వీణరాణి, టీజీడిఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ సతీష్, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్స్ ప్రీతి, గ్రేస్ కార్బెట్, టీఎన్జీవో ఐ.ఎం.ఎస్ ఫోరం ప్రెసిడెంట్ సీనయ్య, సెంట్రల్ యూనియన్ మెంబర్ ఎస్.ప్రేమ లత, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఈఎస్ఐ నాచారం బ్రాంచ్ ప్రెసిడెంట్ బి. ప్రేమలత, సెక్రటరీ విక్టోరియా, వి.వేణు కుమార్, అరుణ, భాగ్య, చంద్రకళ, భాగ్య, సౌందర్య, అంజని, చాముండేశ్వరి తో పాటు మహిళా సిబ్బంది పాల్గొన్నారు.
హాజరయ్యారు.

## కార్యకర్తలకు సైద్ధాంతిక శిక్షణ అవసరం



జనగామ-కొడకండ్ల, మార్చి 10(మెట్రో ఉదయం జిల్లా ప్రతినిధి)
కొడకండ్ల మండల కేంద్రంలోని బిజెపి కార్యకర్తలకు సైద్ధాంతిక శిక్షణ అవసరమని బిజెపి జిల్లా నాయకులు దుబ్బరాజశేఖర్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ జరిగిన కార్యక్రమానికి కొడకండ్ల మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ సభ్యత్వక్షత వహించగా బీజేపీ జనగామ జిల్లా నాయకులు దుబ్బ రాజశేఖర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపి నీతి నిజాయితీ నిబద్ధత కలిగి అనేకమంది కార్యకర్త త్యాగా ఫలితంగా నేడు కొనసాగుతూ 22 రాష్ట్రాలు రెండు కేంద్రక ఫలితాలు ప్రాంతాల్లో అధికారంలో కొనసాగుతూ ఉంది. అని తెలిపారు కార్యకర్తలకు సైద్ధాంతిక శిక్షణ ఇచ్చి ప్రతి ఒక్కరికి బిజెపి ఆశయాలు క్రమశిక్షణ గురించి అవగాహన కల్పించి ప్రజాక్షేత్రంలో బిజెపి శ్రేణులు అనుసరించాల్సిన విధానం పై రాబోయే ఎన్నికల్లో బిజెపి విజయం కోసం వ్యూహ రచన ఈ శిక్షణ తరగతుల ద్వారా బోధించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో ఆరు సెషన్స్ లో శిక్షకుల ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ కోటేశ్వర్ మండల ప్రధాన కార్యదర్శులు దామెర ఆంజనేయులు, ధారావత్ పరమేష్ జిల్లా ఎస్టీ మోర్చా నాయకులు శ్రీను నాయక్, వనిత నాయక్, మండల నాయకులు రమేష్, ఉపేందర్, కమలాకర్, ఉమేష్, అర్జున్, అజయ్ నాయక్ సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై అధికారులతో ఎమ్మెల్యే గణేష్ సమీక్ష



కంటోన్మెంట్, మార్చ్ 10 (మెట్రోఉదయం)
ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అధికారులకు సూచించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా మోండా డివిజన్‌లో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డివిజన్‌లోని అన్ని వీధి దీపాలు శాతం వందకు వెలిగేలా చూడాలని, నాలాలు, డ్రైనేజీలు పూర్తిగా శుభ్రం చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా పార్కులను అభివృద్ధి చేసి, ప్రతి పార్కులో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు అవసరమైన అంచనాలను సిద్ధం చేసి సమర్పిస్తే ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులను తీసుకురావడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే గణేష్ పేర్కొన్నారు. అధికారులు లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందేలా కృషి చేయాలని సూచించారు. మోండా డివిజన్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ సమీక్ష సమావేశంలో బోయిన్‌పల్లి డిప్యూటీ కమిషనర్ ధాకు నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇంజనీర్ దీపిక, అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్ దేవ్, శానిటేషన్ విభాగం సందీప్, మేనేజర్ హరిత తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి పీఎస్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





సికింద్రాబాద్, మార్చి 10 (మెట్రో ఉదయం): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మహంకాళి పోలీస్ స్టేషన్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహంకాళి డివిజన్ ఏసీపీ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ సిబ్బందితో కేక్ కట్ చేయించి వారిని అనంతరం మహిళా సిబ్బందికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీధర్ మాట్లాడుతూ.... సమాజ రక్షణలో మహిళా పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు విధుల్లోనూ సమర్థవంతంగా పని చేస్తూ మహిళలు పోలీస్ శాఖకు గౌరవం తీసుకొస్తున్నారని కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, పోలీస్ శాఖలో కూడా వారి సేవలు ప్రశంసనీయమని తెలిపారు. మహిళా సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎస్. రవికుమార్, డీఐ కే. రంగారెడ్డి, ఎస్సైలు శ్రీధర్, సందీప్ రెడ్డి, లిఖిత, ఏఎస్సై అనిల్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పినపాక ఇందిరా క్రాంతి, (వెలుగు)
# పథకంలో " ఆ " అధికారినీ రూటే వేరు..!

- తన తోటి సిబ్బంది, మహిళా సమైక్యాలతో నిత్యం గొడవలే..!!
- ఈ అధికారిని మాకొద్దు అంటున్న డ్వాక్రా మహిళా సంఘాలు...
- అమే విధులు నిర్వహించిన ప్రతి చోట ఇంతేనంటా....
- ఎమ్మెల్యే, అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలు లేవు ...
- చచ్చి బ్రతుకుతున్న డ్వాక్రా సంఘాల ఉద్యోగులు..
- రుణాల మంజూరులో జాప్యం చేస్తున్న అధికారి...
- తన కింద పని చేస్తున్న ఉద్యోగులను, డ్వాక్రా సంఘాల సమాఖ్యలను వేధిస్తూ.. నోటికి వచ్చిన తిట్లు..
- కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్న పినపాక డ్వాక్రా మహిళా సంఘాలు..




కరకగూడెం, మార్చి (ఉదయం)
పినపాకలో ఇందిరా క్రాంతి (వెలుగు) పథకంలో అధికారి వ్యవహారశైలి వివాదాస్పదంగా మారింది... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలో ఇందిరా క్రాంతి పథకం (వెలుగు)లో ఒక అధికారిణి వ్యవహారశైలి తీవ్ర వివాదాస్పదంగా మారినట్లు డ్వాక్రా మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి. మండలంలోని అనేక డ్వాక్రా సంఘాల సభ్యులు ఆ అధికారిణి తీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనతో పాటు పనిచేస్తున్న సిబ్బందితో మరియు మహిళా సమైక్యాల ప్రతినిధులతో ఆమె తరచూ ఘర్షణలకు దిగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్న విషయానికే ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారని ఉద్యోగులు చెబుతున్నారు. డ్వాక్రా సంఘాల సమాఖ్యలైన వివో (ఖూ)లతో కూడా ఆమె తరచూ తగాదాలు పడుతున్నారని మహిళలు అంటున్నారు. సమావేశాల్లో మహిళలతో గౌరవంగా మాట్లాడకుండా నోటికి వచ్చినట్లు తిట్లు కూడా మాట్లాడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీంతో అనేక మంది మహిళా సంఘాల సభ్యులు మానసికంగా బాధ పడుతున్నట్లు చెబుతున్నారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు సంబంధించిన రుణాల మంజూరులో కూడా అనవసర జాప్యం జరుగుతోందని సంఘాల సభ్యులు పేర్కొంటున్నారు. రుణాలు ఆలస్యం కావడం వల్ల సంఘాల పనులు నిలిచిపోతున్నాయని వారు అంటున్నారు. ఈ పరిస్థితుల వల్ల డ్వాక్రా సంఘాల ఉద్యోగులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. విధులు నిర్వహించడంలో ఒత్తిడి ఎక్కువగా ఉండడంతో వారు "చచ్చి బ్రతుకుతున్న పరిస్థితి"లో ఉన్నామని వాపోతున్నారు. ఆ అధికారిణి పనిచేసిన ప్రతి చోట కూడా ఇదే విధమైన సమస్యలు ఎదురయ్యాయని మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారు. అందువల్ల ఇలాంటి అధికారిని తమ మండలంలో కొనసాగించకూడదని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యేకు మరియు సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడంతో ఇప్పుడు జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించాలని మహిళా సంఘాలు నిర్ణయించుకున్నాయి. మండలంలోని డ్వాక్రా మహిళా సంఘాలు కలిసి కలెక్టర్‌కు సమగ్ర ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు. అలాగే తమపై జరుగుతున్న వేధింపులను ఆపాలని, రుణాల మంజూరులో జాప్యం లేకుండా చూడాలని వారు డిమాండ్ చేస్తున్నారు...

## మిలియన్ మార్చ్‌లో పాల్గొన్న జగిత్యాల జిల్లా నాయకులు



జగిత్యాల,మార్చి 19, ఉదయం జిల్లా ప్రతినిధి: హైదరాబాదులోని గన్ పార్క్ అమర వీరుల స్థూపం వద్ద మంగళవారం ఉద్యమ కారుల త్యాగాలను అమరవీరులను స్మరించుకుంటూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా ఫోరమ్ చైర్మన్ జవ్వాజి శంకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీర్ సత్యం రావు, సదా చారీ నగర ప్రధాన కార్యదర్శి జగిత్యాల జిల్లా వైస్ చైర్మన్ రాగుల రాజు ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొంద్ర రాజేష్, టఫ్ 33 జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జిలు మండల అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు, గ్రామ గ్రామాల నుండి కదిలి వచ్చిన ఉద్యమకారులు అమరవీరులను తలుచుకుంటూ ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కొరకు గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ఉద్యమకారుల హక్కుల గురించి పెట్టించడం జరిగింది . మరి మూడు సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో ప్రభుత్వం కమిటీ వేస్తామని చెప్పడం జరిగింది కానీ ఇప్పటికీ కమిటీ వేయకపోవడం ఉద్యమకారులను కలిసి వేస్తున్న అంశం ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణ కర్తవ్యం గా హామీలు అమలు పరిచే విధంగా కార్యచరణ ప్రారంభించవలసిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లాల చైర్మన్లు నియోజకవర్గ అధ్యక్షులు మండలాల అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి గోపాల్ పూర్ మండల కార్యదర్శిగా బొద్దిరెడ్డి సురేందర్ రెడ్డి



హనుమకొండ, మార్చి 10 (మెట్రో ఉదయం): హనుమకొండ 56 వ డివిజన్ పరిమళా కాలనీ ప్రాంతానికి చెందిన బొద్దిరెడ్డి సురేందర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ గోపాల్ పూర్ మండల కార్యదర్శిగా నియమితులయ్యారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ తక్కల్లపల్లి అమృత రావు ఆదేశం మేరకు బిజెపి గోపాల్పూర్ జోనల్ కమిటీ అధ్యక్షుడు బండి హరీష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పప్పుల రమేష్ మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని బొద్దిరెడ్డి సురేందర్ రెడ్డి కి అందజేశారు. బిజెపి సీనియర్ నాయకులు నాతి రమేష్, వల్లాల శ్రీధర్, బండారి కుమార్, అలుగునూరి కృష్ణంరాజు తదితరులకు సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## పసికందు అమ్మకం..ఆర్థిక ఇబ్బందులే కారణం..!

మెదక్ అర్బన్ , మార్చి 10: మెదక్ జిల్లాలో పసికందు అమ్మకం ఘటన వెలుగులోకి వచ్చిందని మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. మంగళవారం మెదక్ డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మెదక్ జిల్లా పరిధిలోని రింగనాయకులపల్లి తండాలో సుమారు 25 రోజుల పసికందును అమ్మినట్టు సమాచారం రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. విషయం తెలుసుకున్న వెంటనే ఐసీడీఎస్ అధికారులు, పోలీసులతో కలిసి విచారణ చేపట్టారు. అధికారుల వివరాల ప్రకారం ఈ ఘటన ఈ నెల 4వ తేదీన జరిగినట్లు గుర్తించారు. కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో తల్లి పసికందును మరో కుటుంబానికి అప్పగించినట్లు ప్రాథమిక విచారణలో తెలిసింది. విషయం వెలుగులోకి రావడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మార్చి 9న పసికందును గుర్తించి అధికారుల ఆధీనంలోకి తీసుకున్నారు. అనంతరం ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో శిశువుకు వైద్య పరీక్షలు నిర్వహించి సంరక్షణలో ఉంచారు. ఈ ఘటనకు సంబంధించి శిశువు తల్లి, శిశువును తీసుకున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఈఎస్ఐ హాస్పిటల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ




సికింద్రాబాద్ మార్చ్ 10 (మెట్రోఉదయం ) అంతర్జాతీయ మహిళా దినోత్సవ నాచారం ఈ ఎస్ ఐ హాస్పిటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూరారం విజయలక్ష్మి ఐఐటియుసి జాతీయ కార్యదర్శి డాక్టర్ రమేష్ బాబు మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వీణరాణి ఆర్ఎంఓ డాక్టర్ సతీష్ టిజిడిఏ ప్రధాన కార్యదర్శి గ్రేస్ క్రాఫ్ట్ చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ ప్రెసిడెంట్ యూనియన్ సభ్యురాలు ఎస్ ప్రేమలత హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి హేమలత ఈఎస్ఐ నాచారం శాఖ అధ్యక్షురాలు జి విక్టోరియా కార్యదర్శి వేణు కుమార్ అరుణ భాగ్య చంద్రకళ భాగ్య సౌందర్య అంజని చాముండేశ్వరి మహిళా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళ యొక్క ప్రాముఖ్యత గురించి భక్తులు వివరించారు మరియు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను గురించి వివరించారు. మంగళవారం రోజున అకాల మరణం చెందిన నర్సింగ్ ఆఫీసర్ బి జ్యోతి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించాలరు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ- జమదగ్ని మహాముని కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహణ



కాప్రా, మార్చి 10 (మెట్రో ఉదయం) కుషాయిగూడ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ సురమాంబా దేవి సమేత కటమహేశ్వర స్వామి దేవాలయం మరియు శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి, శ్రీ శ్రీ శ్రీ వనదుర్గ దేవి దేవాలయాలలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ--జమదగ్ని మహాముని వారి కళ్యాణ మహోత్సవం భక్తుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, కళ్యాణోత్సవ కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు భారీగా తరలి వచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం, ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కుషాయిగూడ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, గౌడ హాస్టల్ ప్రెసిడెంట్ మోతె చక్రవర్తి గౌడ్, అదిలాబాద్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పుల్లెంల రవీందర్ గౌడ్, గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ తదితరులు హాజరై దేవతలకు ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఉద్యమకారులను ఆదుకోవాలి

- హైదరాబాదుకు కదం తొక్కిన తెలంగాణ ఉద్యమకారులు



హుజూర్నగర్ సూర్యపేట జిల్లా మెట్రో ఉదయం ప్రతినిధి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన మొదటి తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం హైదరాబాదులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తలపెట్టిన మిలియన్ మార్చ్ నిరసన కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ కోదాడకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు మంగళవారం బయలుదేరి నిరసన జయప్రదం చేశారు ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం అద్దంకి దయాకర్ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ఉద్యమకారులందరినీ గుర్తించి వారికి ప్రభుత్వం నుంచి ఇంటి స్థలం పెన్షన్ రవాణా హెల్త్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఉద్యమకారులను మరిచిపోతే ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ ఉద్యమకారుల అధ్యక్షులు ముత్తినేని వెంకటేశ్వరరావు గోపుచెలీనమ్మ మేకల సైదయ్య షేక్ హుస్సేన్ కే సీతారాం రెడ్డి పోతుగంటి సత్యం విశ్వేశ్వరరావు చంద్రమౌళి పాల్గొన్నారు



# ఉదయం కవితోదయం

# సాహితీ కవనం



## కల...

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

ఓ మధుర కల
మరచిపోలేని కల
నిద్రపోనివ్వని కల
నిర్మలమైన కల
ఉప్పెనలా ఎగిసి పడుతూ
ఉరుకులు పెడుతూ
మనసు అలజడిలో
మౌన పోరాటంలో
ఆవేశాలకు తావు లేకుండా
అలుపు లేకుండా
ప్రయత్నం చేస్తూ
విజయమయినా ఓటమయినా
కల సాకారం కోసం
నూతన పరిణామం కోసం
ఆశగా చూస్తూ చూస్తూ
అండగా నిలుస్తూ తలుస్తూ
ఓపికగా చూస్తున్నా
అన్నీ వింటున్నా.!
విశ్లేషణ పద్ధతిలో
వినూత్న మార్గంలో
కల నిజమవ్వటానికి ప్రయత్నిస్తున్నా
చెమట చుక్కలు చిందిస్తున్నా.



డా యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి, ఇల్లందు,
భద్రాద్రి కొత్తగూడెం.

## పనిచేసే వారు పరాయి వారవుతున్నారు...

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

మనుషుల్లో మానవత్వం మంట కలుస్తుంది
మనుసులో దానవ తత్వం బలపడుతుంది
మంచితనం చేతకానితనమవుతుంది
చెడ్డతనం అడ్డదారులు తొక్కుతుంది


నిస్వార్థం ఎండమావులు వెంట పరుగెడుతుంది
స్వార్థం చలి చెలిమె లా ఊరుతుంది
నీతి నిందలపాలవుతుంది
అవినీతి అందలమెక్కుతుంది

వృద్ధుల మాటలను గౌరవించండి
వ్యర్థుల మాటలను వదిలేయండి
సుఖాలు సన్నబడుతున్నాయి
కష్టాలు కలబడుతున్నాయి

పగ పంతం పడుతుంది
శాంతి శాపగ్రస్తమవుతుంది
యుద్ధం భయంకర రూపుదాల్చుతుంది
యదార్థం వ్యర్థమౌవుతుంది

చదువులు చట్టబండలవుతున్నాయి
చట్టం చుట్టమౌవుతుంది
న్యాయం నవ్వుల పాలవుతుంది
అన్యాయం అందలమెక్కుతుంది

పనిచేసే వారు పరాయి వారవుతున్నారు
పనిచేయని వారు ఇష్టులవుతున్నారు
అటు ఇటు మాటలు మోయరాదు
మాటలు మోయడం మంచిది కాదు



రచన:- వేనాప
వేంకట నారాయణ
పరిమి
జి.ప.ఉ.పా.గుడిబండ
కోదాడ 98484
32533

## సంతృప్తి మనశ్శాంతి జీవిత పరమావధి కావాలి!భాగవతం

భగవంతుడు ప్రత్యక్షమై ఏమి కావాలని కోరుకోమంటే,డబ్బు సంపదలు,హోదా,కంటే ఆరోగ్యం,అంతకంటే ముఖ్యం గా సంతృప్తి,మనశ్శాంతి వరం గా మాత్రమే పొందాలిభాగవతం!
సాక్షాత్తు విష్ణుమూర్తి వామనా వతారంలో సంతృప్తి గురించి ఈ క్రిందివిధంగావివరించాడు!

వ్యాప్తిశీ బొందక, వగవక, ప్రాప్తంబగు లేశమైన, బది వేలనుచుశీ, దృప్తిం జెందని మనుజుడు, సప్త ద్వీపము లనైన జక్కంబడునే!

దేవుణ్ణి ఆరాధిస్తాశీ తప్ప, అతని బోధనలను పట్టించు కోము!స్వామి బోధలు వింటే సంతృప్తి ద్వారా మనం మన శ్శాంతి పొందగలం!
ఎంత ఉన్నా ఇంకా కావాలని తృప్తి చెందక,అత్యాశ దురా శతోఉంటేతదుపరిపరిణామం

ఆశా పాశము దాగడున్ నిడుపు లేదంతశీబు....
వా రాశిప్రావృత మేదిని వలయ సామ్రాజ్యం...
సర్వంచేజిక్కిన ఆశ అణగార క,దురాశ అనే తాడు చివరికి అసంతృప్తినే ఉరితాడుగా మారి మనిషిని మానవత్వా న్ని చంపేస్తుంది!

తృష్ణ ఎలాంటి వారినైనా పరా జయం పాలు చేస్తుంది!యోగ వాశిష్ఠశీ లో శ్రీరాముడు చెప్పె! మేరు సమం ప్రాజ్ఞమపి! శూరమపి స్థిరశీ తృణీకారోతి తృష్టికా నిమేషణ నరోత్తమశీ!
మేరుసమానుడైన,మహాప్రాజ్ఞుడైన,సర్వత్తముడైన కోరికల చేతిలో క్షణంలోఓడిపోతాడు!

ఈర్ష్య ద్వేషాలే మనశ్శాంతికి విఘాతం! దుర్యోధనుడు ఈర్ష్యాద్వేషాలతో పాండవు లను అడవులపాలు చేసిన ప్పటికీ అంతఃపురంలో నిరం తరం అశాంతితో భోగ భాగ్య ములు,అనుభవించలేక పో యాడనేది మనకు తెలిసిన నగ్న సత్యముమహాభారతం!
సంతృప్తి మనశ్శాంతి సర్వ శ్రేయోధాయకం!




డాక్టర్ ప్రాత రాజశేఖర్, ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఉపాధ్యాయులు,చోడవరం.

## మనసొక తోట

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

మనసు మనిషికున్న
గొప్ప వరం
మనసే ఒక పూలతోట
మనసే ఒక పూల బాట
ఆతోటలో ఆబాటలో
ఆలోచనల
పంట పండేనులే
ప్రేమ ఆప్యాయతలు
వికసించేనులే
మనప్రతికూల ఆలోచనలే
అందులోని కలుపు
మొక్కలు
సానుకూల అలవాట్లే
మేలిమి విత్తనాలు
క్రమశిక్షణే నీరు
మన జీవనశైలియే
ప్రధాన వనరు
మన అవసరాలను
తీర్చుకోవడానికి
ఏపంట
సాగుచేస్తామన్నది
మన ఇష్టాన్నిబట్టి
ఉంటుంది
సహనం ఓర్పు
మార్పుతో
ఎదుగుదల.
సాధ్యమౌతది
పట్టుదలే
పెట్టుబడి అవుతే
సంకల్పం
ఆయుధమైతె
ప్రగతి పురోగతి
ప్రవాహమై
నిలకడ
పట్టుదల
సానుకూల
ఆలోచన ధోరిణి
జీవితానికి చుక్కాని
అవుతుంది
అర్థవంతమైన
లక్ష్యాలను సాధించి
జీవిత సాఫల్యతను
సాధించాలి
మంచిని పెంచి
మంచిని పంచి
మనసున్న
మా రాజుగా నిలుద్దాం



నేదునూరి కనకయ్య అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
కరీంనగర్9440245771

## శివశివ చల్లగా జూడు

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

శివశివ భవభవ చిత్తజు నొంచిన
సర్వేశ్వరా నను చల్లగ జూడరా

చరణమ్ములు ప్రదక్షిణము సలుపనీ
కరకమలము లర్చనల మునగనీ
కరుణార్ద్రపు ధృక్కుల గన కనుదోయిని
కరుణించుము కర్ణములు నిను వినగను

పాపము నొంచగ కైవల్య మొందగ
శాపతాపహర సాయ మొసంగర
తపో ధ్యానమున నా మానసాబ్జము
ప్రపత్తిని నాల్క ప్రణమిల్ల మస్తిష్కము

మునుమరు దహించితి నిటలాక్షానలాన
అనుగుమాలలు చందన మాత్మ బాధింపని
వనితచూపు తూపులెద భేదింప నీయని
కోపాగ్ని లోభపాశాల కందని మనమిమ్ము



రచన::శంకర్ జీ డబ్బికార్ ఊరు::ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి

చరవాణి::9160297956

## డి ఎడిక్షన్

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM


ముక్క బీడీని గుక్క పెట్టుకుని పీల్చిన సిగరెట్టు
హుక్కా పొగను మత్తుగా నషాళానికి లాగించిన
ముంత కళ్ళు మూతి నాకినా
చుక్క సారాకు , చీప్ లిక్కరుకు
గంజాయి కి బానిసలు అయినా
పాన్ , గుట్కా , పొగాకులకు , నషాలకు ఎడిక్ట్ అయినా
పోగాలము దాపరించి నట్లే
డ్రగ్స్ కు సంబంధించిన ఏ అలవాటైనా ఖేల్ ఖతం
ఆరోగ్యం మరియు బతుకు బండి సర్వ నాశనం
ఎడిక్షన్ కు అందరూ సమానమే డి సెంట్ జీవితాలు
కూడా దెబ్బ తింటాయి
మనసు మాట వినదు కదా అలవాటు మానదు కదా అని
హద్దు దాటి ఆపుకో లేక ఎడిక్ట్ అయినా జీవితం అధోగతి ...



డి చాంద్ బాషా రచయిత

## ఎడారి హృదయాలు

నా అడుగులు ముందుకు పడుతుంటే,
వెనక్కి లాగే వారెందరో
ఎక్కే నిచ్చెనలను కూలదోసే వారెందరో...
నా పరుగును ఆపి,చైతన్యాన్ని నిలువరించే వారెందరో
నా గొంతు నుండి జాలు వారే స్వరాలకు అపస్వరాల తీగలను తగిలించి,శృతి గతులను తారు మారు చేసే వారెందరో
అడుగడుగునా ముళ్ళే
నా నిరంతర జీవిత పయనంలో వెంటాడే కష్టాలన్నీ
కన్నీటి సంగీతాన్ని ఆలపించి హృదయాన్ని దహించేస్తుంటే
నా అంతర్మథనం పరులకు అర్థం కాని ఆవేదనగా మిగిలింది.
వీచే చల్లని గాలి నా ఆవేదనకు స్పృశించి వేడెక్కి, గ్రీష్మాన్ని తలపించింది.
విరులు వికసించడం మాని,
విలపించాయి.
సెలయేళ్ళు ప్రవాహ వేగం పెంచాయి.
సాగర తీరం విలయానికి నిలయమై పెనుగర్జన చేసింది.
ప్రకృతి నా ఆవేదనకు స్పందించింది.
ఘనీభవించిన రాతి హృదయాల్లో స్పందన కరువై
మానవీయత మరచి, ఎడారిని తలపించింది.




- సుంకవల్లి సత్తిరాజు. (సామాజిక విశ్లేషకులు,మోటివేషనల్ స్పీకర్)

## వాసవదత్త ఉదయనులు

భానుడు రచించిన అద్భుత సంస్కృత కావ్యం స్వప్న వాసవదత్త.
వత్స దేశపు రాజు ఉదయనుడు అందాల చందురుడు.
సంగీత విద్యలో మేటి,వీణా కోవిదుడు.
మాయా గజాన్ని పట్టుకొనబోయి చెరసాలలో చిక్కుకున్నాడు.
అవంతీ రాజైన ప్రద్యోతనునికి బందీగా మారే.

అవంతీ సుందర రాజకుమారి వాసవదత్తకి వీణా పాఠాలు నేర్పి గురువుగా మారే.
తంత్రుల సవ్వడిలో వారి హృదయాలు రెండూ ఒక్కటాయే.
ప్రేమ పక్షులై ఎగిరిపోయారు అడవి మార్గం దాటి.

రాజ్య క్షేమం కోరి మంత్రి యౌగంధరాయణుడు పన్నెనొక చిత్రమైన పన్నాగం.




లావణక దహనంలో రాకుమారి వాసవదత్త మరణించినట్లు వార్త పుట్టించే.
ప్రియతమ వియోగాగ్నిలో నిరంతరం ఉదయనుడు రగిలిపోయే.
మంత్రి కోరికపై, రాజ్య రక్షణకై మగధరాజ యువరాణి పద్మావతిని పెండ్లాడినా..
మనసు మారక వాసవదత్త



స్మరణతోనే గడుపు చుండె ప్రతిదినము.

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

స్వప్నమందున ప్రియురాలిని చూస్తూ పొందుచుండెను ఆనందం.
కలయో, వైష్ణవమాయయో తెలియక నిండెను విషాదము.
మారువేషమున చేరెను మగువ వాసవదత్త సముద్ర గృహము.చివరకు అపోహలెల్ల వీడి కురిసెను సుఖాల మేఘము.
త్యాగమే పునాదిగా నిలిచిపోయే వారు చిరంజీవులుగా చరిత్రలో.

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో, షార్, శ్రీహరికోట సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా

# చిత్రోదయం

## గోపీచంద్ మూవీలో రీతూవర్మ



హీరో గోపీచంద్ మరో ప్రతిష్టాత్మక చిత్రంతో అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. సంకల్ప్‌రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. గోపీచంద్ 33వ చిత్రంగా ఇది ప్రచారంలో ఉంది. భారీ బ్జడెట్‌తో రానున్న ఈ సినిమాలో రీతు వర్మను హీరోయిన్‌గా ఎంపిక చేశారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఆమె పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో రీతూ 'సత్యవతి' అనే పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు.పోస్టర్‌లో ఆమె లుక్ పవర్‌ఫుల్‌గా, పాత్రకు తగ్గట్టుగా వైవిధ్యంగా కనిపిస్తోంది. 7వ శతాబ్దానికి చెందిన, చరిత్రలో పెద్దగా వెలుగులోకి రాని ఓ యదార్థ సంఘటన నేపథ్యంలో ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతుండటం విశేషం. మరింత సమాచారం, ఇతర నటీనటుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## సుస్మిత బర్త్‌డే...చిరు ఎమోషనల్ పోస్ట్



మెగాస్టార్ చిరంజీవి కేవలం వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ ఒక గొప్ప తండ్రిగా తన బాధ్యతలను, ప్రేమని ఎప్పుడూ చాటుకుంటూనే ఉంటారు. తాజాగా తన పెద్ద కుమార్తె, నిర్మాత సుస్మిత కొణిదెల పుట్టినరోజును పురస్కరించుకుని చిరు ఎమోషనల్ నోట్‌ని అభిమానులతో పంచుకున్నాడు.నా వేలు పట్టుకుని నడకలు నేర్చుకున్న ఆ చిన్నారి నుంచి.. ఈరోజు ఎంతో బాధ్యతాయుతమైన, హుందాతనమున్న స్త్రీగా ఎదిగిన నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంది. ఒకప్పుడు తన సినిమాలను చూస్తూ మురిసిపోయిన నా కూతురు, ఈరోజు నా సినిమాకే నిర్మాతగా మారి, తనకు ఒక మెమరబుల్ బ్లాక్‌బస్టర్‌ను అందించడం ఒక తండ్రిగా తనకు దక్కిన అత్యంత ప్రత్యేకమైన గౌరవమని చిరు కొనియాడారు. నా ప్రియమైన హనీ పాపా.. నువ్వు చేసే ప్రతి పనిలోనూ విజయం సాధించాలని, ఎప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. నీ కీర్తి ఇలాగే వెలుగులీనాలి అంటూ మెగాస్టార్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చాడు. ఈ పోస్ట్‌కి చిరంజీవి తన కూతురిని చిన్నప్పుడు ఎత్తుకున్న ఫోటోతో పాటు, ప్రస్తుత ఫోటోను కూడా జత చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

## దివ్యాంగురాలికి పుష్ప అండ

**జీవితాంతం నెలకు రూ. 7,500 సాయం ప్రకటన**



కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో గత నెల 28న జరిగిన బాణసంచా తయారీ కేంద్రం అగ్నిప్రమాదం అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘోర ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయి అనాథగా మిగిలిన మానసిక దివ్యాంగురాలు కడింపల్లి దుర్గ దీనస్థితి సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ హృదయ విదారక గాథపై స్పందించిన టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్, ఆమెకు అండగా ఉంటానని మాట ఇచ్చారు. దుర్గ పోషణ కోసం తన వంతు సహాయంగా జీవితాంతం ప్రతి నెలా రూ. 7,500 ఆమె బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు అల్లు అర్జున్ ప్రకటిం చారు. బన్నీ వాసు పర్యవేక్షణలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు నేరుగా దుర్గ నివాసానికి వెళ్లి, ఆమె కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, భవిష్యత్తులోనూ ఆమెకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న ఒక దివ్యాంగురాలికి అండగా నిలిచి అల్లు అర్జున్ తన గొప్ప మనసును చాటుకోవడంతో అభిమానులు స్థానికులు ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## ఇషాన్ కిషన్‌కు కాబోయే భార్య ఈమెనే!



భారత యువ క్రికెటర్ ఇషాన్ కిషన్.. మైదానంలో తన మెరుపు బ్యాటింగ్‌తోనే కాకుండా తన వ్యక్తిగత జీవితంతోనూ వార్తల్లో నిలుస్తు న్నాడు. ముఖ్యంగా 2026 టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా ఘనవిజయం సాధించిన తర్వాత ఇషాన్ కిషన్ తన ప్రియురాలు అదితి హుండియాతో కలిసి సంబరాలు చేసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు సెన్సేషన్‌గా మారాయి.భారత యువ క్రికెటర్ ఇషాన్ కిషన్.. మైదానంలో తన మెరుపు బ్యాటింగ్‌తోనే కాకుండా తన వ్యక్తిగత జీవితంతోనూ వార్తల్లో నిలుస్తున్నాడు. ముఖ్యంగా 2026 టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా ఘనవిజయం సాధిం చిన తర్వాత ఇషాన్ కిషన్ తన ప్రియురాలు అదితి హుండియాతో కలిసి సంబరాలు చేసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు సెన్సేషన్‌గా మారాయి. టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్, ప్రముఖ మోడల్ అదితి హుండియా గత కొంతకాలంగా లవ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం వీరిద్దరి మధ్య వయసు వ్యత్యాసం గురించి సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ఇషాన్ అభిమానులు ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే.. ఇషాన్ కిషన్ తన ప్రియురాలు అదితి కంటే వయసులో చిన్నవాడు. టీమ్‌ఇండియా క్రికెటర్ ఇషాన్ కిషన్ 1998లో జన్మించాడు. కానీ, ఆయన ప్రేయసి అదితి హుండియా మాత్రం 1997లో జన్మించింది. వీరిద్దరి మధ్య ఒక సంవత్సరం వయసు వ్యత్యాసం ఉంది. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజ క్రికెటర్ల బాటలోనే ఇషాన్ కూడా తనకంటే వయసులో పెద్దదైన మహిళతో ప్రేమలో పడటం విశేషం. ఎవరీ అదితి హుండియా రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన అదితి హుండియా ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె ఒక ప్రముఖ మోడల్, వ్యాపారవేత్త. 2017లో మిస్ ఇండియా ఫైనలిస్ట్‌గా నిలిచిన అదితి, 2018లో 'మిస్ దివా సుప్రానేషనల్' టైటిల్‌ను గెలుచుకున్నారు. అదే విధంగా 2019లో అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు.

ఐపీఎల్ మ్యాచ్‌ల నుంచి అంతర్జాతీయ మ్యాచ్‌ల వరకు ఇషాన్‌కు మద్దతుగా ఆమె ఎప్పుడూ స్టేడియంలో కనిపిస్తూనే ఉంటారు. తాజాగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన 2026 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై భారత్ చారిత్రాత్మక విజయం సాధించింది. ఈ కీలక మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ హాఫ్ సెంచరీతో అదరగొట్టారు. భారత్ ట్రోఫీ గెలిచిన తర్వాత, మైదానంలో ఇషాన్ తన కుటుంబ సభ్యులు, అదితితో కలిసి దిగిన ఫోటోలు వైరల్ అయ్యాయి. వీరిద్దరి కెమిస్ట్రీని చూసి అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



# క్రీడోదయం

## టీమ్‌ఇండియాకు బీసీసీఐ భారీ నజరానా




టీ20 ప్రపంచకప్‌లో విశ్వవిజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) భారీ నగదు బహుమతిని ప్రకటించింది. 2026 ఐసీసీ టీ20 ప్రపంచకప్‌ను విజయవంతంగా కైవసం చేసుకున్న టీమ్?ఇండియాకు మొత్తం రూ.131 కోట్ల నజరానా ఇవ్వనున్నట్లు బీసీసీఐ మంగళవారం వెల్లడించింది. ఈ మొత్తాన్ని జట్టులోని ఆటగాళ్లు, కోచింగ్ స్టాఫ్, ఇతర సపోర్ట్ సిబ్బందికి పంచనున్నారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై భారత్ అద్భుత విజయం సాధించింది. కీలక మ్యాచ్‌లో భారత జట్టు సమష్టి ప్రదర్శనతో 96 పరుగుల భారీ తేడాతో కివీస్‌ను ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ విజయంతో భారత్ వరుసగా రెండోసారి టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకోవడమే కాకుండా టోర్నీ చరిత్రలోనే అరుదైన రికార్డును కూడా నెలకొల్పింది. ఈ విజయం ద్వారా టీమ్?ఇండియా టీ20 ప్రపంచకప్‌ను మొత్తం మూడు సార్లు గెలిచిన తొలి జట్టుగా నిలిచింది. గతంలో 2007లో తొలి టీ20 ప్రపంచకప్‌ను గెలిచిన భారత్, తర్వాత మళ్లీ 2024లో టైటిల్ సాధించింది. ఇప్పుడు 2026లో మరోసారి విజేతగా నిలిచి ప్రపంచ క్రికెట్‌లో తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించింది. జట్టు అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా బీసీసీఐ ఈ భారీ నగదు బహుమతిని ప్రకటించింది. రూ.131 కోట్ల మొత్తం నగదును ప్రధానంగా 15 మంది ఆటగాళ్లకు ఇవ్వనున్నారు. అదనంగా ప్రధాన కోచ్, సహాయక కోచ్‌లు, ఫిజియో, ట్రైనర్లు, ఇతర సపోర్ట్ స్టాఫ్‌కు కూడా వారి హోదా ఆధారంగా వాటాలను కేటాయించనున్నారు. టీమ్?ఇండియా ఈ విజయంతో ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానుల ప్రశంసలు అందుకుంది. టోర్నమెంట్ మొత్తం భారత జట్టు స్థిరమైన ప్రదర్శనతో ముందుకు సాగింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో సమతూకంగా రాణిస్తూ ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యం చాటింది. ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో భారత బౌలర్లు అద్భుతంగా రాణించి న్యూజిలాండ్‌ను పూర్తిగా కట్టడి చేశారు. టీమ్?ఇండియాకు బీసీసీఐ భారీ బహుమతి ప్రకటించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా కీలక విజయాల తర్వాత జట్టుకు నగదు ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ వస్తోంది. 2007లో జరిగిన తొలి ఐసీసీ టీ20 ప్రపంచకప్‌ను భారత్ గెలిచినప్పుడు బీసీసీఐ మొత్తం రూ.12 కోట్ల నగదు బహుమతిని ప్రకటించింది. ఆ సమయంలో ఇది భారీ మొత్తంగా అంతా భావించారు. అయితే క్రికెట్ ప్రాచుర్యం పెరగడంతో పాటు బీసీసీఐ ఆర్థికంగా మరింత బలపడటంతో బహుమతి మొత్తాలు కూడా క్రమంగా పెరుగుతూ వచ్చాయి. ముఖ్యంగా 2024 టీ20 ప్రపంచకప్ విజయం తర్వాత బీసీసీఐ రూ.125 కోట్ల భారీ నజరానాను ప్రకటించింది. అప్పట్లో రోహిత్ శర్మ నాయకత్వంలోని జట్టు ఆ టైటిల్‌ను గెలుచుకుంది. ఇప్పుడు 2026లో టీమ్?ఇండియా మరోసారి టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకోవడంతో బీసీసీఐ ఆ మొత్తాన్ని మరింత పెంచింది. గతంలో ప్రకటించిన రూ.125 కోట్ల కంటే ఈసారి రూ.6 కోట్లు ఎక్కువగా ప్రకటించి మొత్తం రూ.131 కోట్ల బహుమతిని అందించనుంది. ఈ నిర్ణయం భారత జట్టు కష్టానికి, ప్రతిభకు గుర్తింపుగా భావిస్తున్నారు. అంతర్జాతీయ వేదికపై భారత క్రికెట్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లినందుకు ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. టీ20 ప్రపంచకప్‌లో మరోసారి టైటిల్ సాధించడం ద్వారా భారత జట్టు చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. వరుసగా రెండుసార్లు విజేతగా నిలవడం, మొత్తం మూడు టైటిళ్లు గెలుచుకోవడం ద్వారా టీమ్?ఇండియా ప్రపంచ క్రికెట్‌లో అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటిగా నిలిచింది.



Edited, Published and Owned by Lakshmi Narayana.B and printed at Dohil Publications. #B 28/07, R.G.K. Apartments, All India Radio Station Lane, Bellary Road, Kurnool - 518003.A.P.And Published from # B 28/07, R.G.K. Apartments. All India Radio Station Line Bellary Road, Kurnool - 518 003. A.P. Editor Lakshmi Narayana. B Reg. No. APTEL/2013/51636. Email.telugudailyudayam.gmail.com, dohilpublications@gmail.com, Web:www.metroudayam.com, Cell: +91-916-000-3999, +91-916-000-4999, +91-916-000-5999.